# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక : 273 (కాంప్లిమెంటరీ కాపీ) బుధవారం10 జులై2024 పేజీలు : 12

Digital Edition



విలేకర్లు కావలెను


ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969


## రష్యా భారతీయ సైనికులకు విముక్తి



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

భారత్‌కు భారీ దౌత్య విజయం లభించింది. రష్యా సైన్యంలో పనిచేస్తున్న భారతీయులను విడుదల చేసేందుకు ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సమ్మతించారు. వెంటనే వారిని ఆర్మీ విధు లకు వెనక్కి రప్పిస్తామని, స్వదేశానికి పంపించడానికి ఏర్పాట్లు చేస్తామని ఒప్పుకున్నారు.

ఈ మేరకు సోమవారం సాయంత్రం ప్రధాని మోదీకి ఇచ్చిన ప్రైవేట్ విందులో పుతిన్ మాట ఇచ్చినట్లు సమాచారం..

## జగన్ పైన ప్రశంసల వర్షం కురిపించిన కేటీఆర్

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఏపీ ఎన్నికల ఫలితాలపై స్పందించారు. ఆంధ్రప్రదేశ్లో వైసీపీ ఓటమి ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఢిల్లీలో మీడియా చిట్ చాట్ సందర్భంగా జగన్ పైన ప్రశంసల వర్షం కురిపించారు. ఓవైపు తమ వైఫల్యంతోనే తెలంగాణలో ఓడిపోయామని ఒప్పుకున్న కేటీఆర్.. ఏపీలో మాత్రం ప్రజలకు మంచి పనిచేసినా జగన్ ఓడిపోయారన్నారు. జగన్ హీరో.. షర్మిల జీరో అంటూ వ్యాఖ్యానించారు. మరోవైపు మంగళగిరిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ షర్మిలపై ప్రశంసలు కురిపిస్తూ.. 2029లో ముఖ్యమంత్రి అంటూ వ్యాఖ్యానించిన ఒకరోజు తర్వాత.. బీఆర్ఎస్ కీలక నేత, కేసీఆర్ కుమారుడు కేటీఆర్ షర్మిలను విమర్శిస్తూ జగన్ ను ప్రశంసించడంపై రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది.వైసీపీ ఓటమి చెందినా.. 40 శాతం ఓట్లు రావడం సాధారణ విషయం కాదన్నారు. 40శాతం మంది ఏపీ ఓటర్లు జగన్తోనే ఉన్నారని చెప్పారు. షర్మిలకు నాయకత్వ లక్షణాలు లేవన్నారు. కేవలం జగన్ను ఓడించడానికి షర్మిలను పావులా వాడుకున్నారని తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూటమితో జతకట్టడం వలన ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. ఎప్పుడూ ప్రజల ఉండే కేతిరెడ్డి ధర్మవరంలో ఓడిపోవడం ఏమిటోఅర్థంకావడంలేదన్నారుఏపీ ఫలితాలు మాత్రం తనను షాక్కు గురిచేశాయని చెప్పారు.

## రేవంత్ పాలన నచ్చి కాంగ్రెస్లో చేరుతున్నారు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

బీఆర్ఎస్ నుంచి 25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి వస్తారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే బీఆర్ఎస్ఎల్పీ కాంగ్రెస్లో విలీనం అవుతుందని అన్నారు. బీఆర్ఎస్ నుంచి 25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి వస్తారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే బీఆర్ఎస్ఎల్పీ కాంగ్రెస్లో విలీనం అవుతుందని చెప్పారు. బీఆర్ఎస్ చేస్తే సంసారం, తాము చేస్తే వ్యభిచారమా అని ప్రశ్నించారు. తాము చేసేది ఫిరాయింపులు కాదన్నారు. రేవంత్ పాలన నచ్చి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్లోకి వస్తున్నారని తేల్చిచెప్పారు. తాము ప్రలోభాలు పెట్టి ఎమ్మెల్సీలను తీసుకోవ లేదని స్పష్టం చేశారు.



## మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, వారికి కావాల్సిన ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందిస్తుందని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో కలెక్టరేట్, ఏరియా హాస్పిటల్, ఐటీడీఏ, రామప్ప దేవాలయం ఆవరణలో మొత్తం నాలుగు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామన్నారు. అందులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లాలో మొదటి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించామని పేర్కొన్నారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభిస్తామని చెప్పారు.

వివిధ రకాల ఆహార పదార్థాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్ లలో ఆహారం అమ్మ చేతి వంటల ఉండాలని, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, మహేందర్ జి, డీఆర్డీవో శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిరాజ్ కూ హైదరాబాద్ లోఇంటిస్థలం, ప్రభుత్వ ఉద్యోగం


ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::



హైదరాబాద్: సీఎం రేవంత్రెడ్డిని భారత క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు టీమ్ ఇండియా జెర్సీని బహూకరించారు. టీ20 ప్రపంచకప్ సాధించినందుకు సిరాజ్ను సీఎం అభినందించారు. సిరాజ్కు హైదరాబాద్లో ఇంటిస్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. హైదరాబాద్ పరిసరాల్లో స్థలం గుర్తించాలని అధికారులను సీఎం ఆదేశించారు. కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత అజహరుద్దీన్ పాల్గొన్నారు. ఇటీవల టీ20 ప్రపంచకప్ సాధించిన భారత జట్టులో సిరాజ్ ఉన్నారు. ప్రపంచకప్ ట్రోఫీ గెలిచిన తర్వాత హైదరాబాద్ వచ్చిన ఆయనకు అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఆ సమయంలో ఓపెన్టాప్ వాహనంపై వస్తూ ఆయన పాట పాడి అభిమానుల్లో జోష్ పెంచారు.

## రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం

### పాల్గొన్న ఏపీ సీఎం చంద్రబాబు



ప్రజా గొంతుక/అమరావతి:

ఏపీ సచివాలయంలో రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు బ్యాంకర్లకు ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించారు. డీబీటీ పథకాల అమలు, అభివృద్ధికి బ్యాంకర్ల సహాయం అవసరమని పేర్కొన్నారు. సబ్సిడీ రుణాలు, వివిధ పథకాల లబ్ధిదారులకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. డ్వాక్రా సంఘాల బలోపేతంలో బ్యాంకర్లదే కీలక పాత్ర అని వ్యాఖ్యానించారు.

## కిడ్నీ రాకెట్ వ్యవహారంపై

# హోం మంత్రి అనిత ఆగ్రహం



ప్రజా గొంతుక న్యూస్, డెస్క్:

విజయవాడలో లోన్ యాప్ బాధితుడు కిడ్నీ అమ్ముకున్న ఘటనతో ఏపీ కిడ్నీ రాకెట్ వ్యవహారం ఇప్పుడు కలకలం రేపింది. ఈ ఘటనపై హోం మంత్రి వంగలపూడి అనిత దృష్టి సారించారు. ఈ కిడ్నీ రాకెట్ లో హస్తమున్న ఏ ఒక్కరిని విడిచిపెట్టరాదని, వాళ్లపై కఠిన చర్యలు తీసుకొని బాధితుడు మధుబాబు కి న్యాయం చేయాలని చెప్పారు.లోన్ యాప్ లో తీసుకున్న అప్పు చెల్లించడం కోసం మధుబాబు అనే ఆటో డ్రైవర్ కిడ్నీ దానం చేస్తే 30 లక్షలు ఇస్తామంటూ ఫేస్బుక్లో చూసిన ప్రకటన తో కిడ్నీ దానం చేసాడు.అయితే బాధితుడికి లక్ష రూపాయలు ఇచ్చి మిగతా డబ్బులు ఇవ్వకుండా తిప్పుకోవడంతో మోసపోయానని గుర్తించి పోలీసులను ఆశ్రయించాడు.బాధితుడు గుంటూరు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో విజయవాడ కేంద్రంగా సాగుతున్న కిడ్నీ రాకెట్ గుట్టు రట్టయిందిలిగుంటూరుకు చెందిన 31 ఏళ్ల ఆటో డ్రైవర్ ఆర్థిక అవసరాలకు డబ్బు కోసం కిడ్నీని అమ్ముకున్నాడు. ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి విజయవాడలోని ఒక ఆసుపత్రి వైద్యులు అతని నుండి కిడ్నీ తీసుకున్నారు.ఆ తర్వాత డబ్బులు అడిగితే ఏడు నెలలపాటు తిప్పించుకొని తర్వాత లక్ష రూపాయలు చేతిలో పెట్టి చేతులు దులుపుకున్నారు. లోన్ యాప్ లో తీసుకున్న అప్పు చెల్లించడం కోసం కిడ్నీ అమ్ముకున్న సదరు ఆటోడ్రైవర్ లోన్ యాప్ వారి వేధింపులు భరించలేక, తన కిడ్నీ తీసుకున్నప్పటికీ తనకు డబ్బులు ఇవ్వకపోవడంతో తనకు జరిగిన మోసానికి గుంటూరు ఎస్పీని ఆశ్రయించాడు.

తనను ఏజెంట్లు మోసం చేశారని, మరోవైపు లోన్ యాప్ నిర్వాహకులు వేధింపులకు పాల్పడుతున్నారని కన్నీటి పర్యంతమయ్యాడు.ఇక విజయవాడలో జరిగిన కిడ్నీ రాకెట్ వ్యవహారంపై హోం మంత్రి వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా కలెక్టర్, ఎస్పీ , విజయవాడ సీపీలతో ఆమె ఫోన్లో మాట్లాడారు. ఇలాంటి ఘటనలపై తక్షణం స్పందించాలన్నారు.

అధికారులకు హోం మంత్రి అనిత ఆదేశం.డబ్బులు ఆశ చూపి వ్యక్తి కిడ్నీ కొట్టేసిన ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కిడ్నీ రాకెట్ ను పట్టుకోవాలని ఆదేశించారు. పోలీసులు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి నిఘా పెట్టాలని సూచించారు. బాధిత ఆటోడ్రైవర్ ఫిర్యాదు పై హోం మంత్రి ఆదేశాలతో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ వ్యవహారంలో లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు:

### సీఎం రేవంత్

ప్రజా గొంతుక /మహబూబ్నగర్:



తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడాపాలమూరు జిల్లా నిర్లక్ష్యానికి గురైందని తెలంగాణ సీఎంరేవంత్రెడ్డి అన్నారు. మహబూబ్నగర్ జిల్లాలోపర్యటిస్తోన్న ఆయన.. స్థానికంగా నిర్వహించిన సభలోమాట్లాడారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి,పరిశ్రమలు తీసుకొచ్చేందుకు తాను కృషి చేస్తున్నట్లుచెప్పారు. ప్రజల సూచనలను ఈ ప్రభుత్వం తప్పకపాటిస్తుందన్నారు. పార్టీ కార్యకర్తలకు న్యాయంచేస్తామని, త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలునిర్వహిస్తామని వెల్లడించారు.

## బిఆర్ఎస్ పేరు మార్చాలా వద్దా అనేది కేసీఆర్ ఇష్టం'

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావుకీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేలను చేర్చుకుని నష్టపోయాం. చేర్చుకున్న 12మందిలో కేవలం ఇద్దరు మాత్రమే గెలిచారు.బిఆర్ఎస్ పేరు టిఆర్ఎస్ గా మార్చాలన్నది కేసీఆర్ఇష్టం.అని వ్యాఖ్యానించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రజలతో తమకు గ్యాప్ వచ్చిందని తెలిపారు. తమవైఖరిలోకొంతమార్చుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం హోదాలో తొలిసారి మహబూబ్నగర్ జిల్లాలో మంగళవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా రూ.396.09 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పాలమూరు యూనివర్సిటీలో రూ. 42.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు, అలాగే రూ.13.44 కోట్లతో ఎస్టీపీ భవనానికి, అకాడామిక్ బ్లాక్, గ్యాలరీ పనులకు, ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.10కోట్లతో బాలికల హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు..

# నరేంద్ర మోదీ కోసం సాహస యాత్ర



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

నరేంద్ర మోదీ 3వ సారి భారత ప్రధానమంత్రి కావాలని పరమ శివున్ని మొక్కుకున్నానని, కాశ్మీర్ లోని అమర్ నాథ్ (సాహస) యాత్ర చేసి మంచు లింగాన్ని దర్శించుకొని మొక్కు చెల్లించుకున్నానని 74ఏళ్ల వయస్సు మోదీ దేశం కోసం రోజు 18గంటలు పనిచేస్తారని, కలియుగంలో పుట్టిన కారణజన్ముడు మోదీ,భారత ప్రధాని కోసం కాశ్మీర్ లోని సంవత్సరంలో కేవలం 45 రోజులు మాత్రమే దర్శనం ఇచ్చే మంచులింగాన్ని హిమాలయ పర్వతాలలో మంచు వర్షం, ఎముకలుకొరికే చలిలో పహల్గామ్ నుండి అమర్నాథ్ వరకు దాదాపు 47.3 కిలోమీటర్లు కాలినడకన సాహస యాత్ర (కఠినా మైనా యాత్ర) చేసానని బిజెపి యువమోర్చా అధ్యక్షులు మహేష్ పటేల్ అన్నారు. అలాగే త్వరలోనే మోదీ యు సి సిబిల్లు అమలు చేయాలి అని కోరారు.

## విద్యార్థులకు బెల్ట్ లు, పెన్నులు లోకే సోదరులు



దివంగత లోకే రాము జయంతి సందర్భంగా లోకే మనోహర్, లోకే శరత్ లు అందజేత
ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 9

మంథని పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలవిద్యార్థిని, విద్యార్థులకు మంగళవారం దివంగత లోకే రాము జయంతిని పురస్కరించుకొని పాఠశాలలోని అందరు విద్యార్థిని విద్యార్థులకు బెల్టులు, పెన్నులు, ఇతర ఉపయోగకర వస్తువులు అందజేశారు. ఎంతో ఉదార స్వభావం కలిగిన లోకే మనోహర్, లోకే శరత్ లు తమ్ముడు లోకే రాము జ్ఞాపకార్థం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. పేద విద్యార్థులకు సహాయం చేయడం, ఆసుపత్రిలో ఉన్నటువంటి వారికి సహకరించడం, అలాగే కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో ఎందరో కరోనా బారిన పడిన బాధితులకు లోకి మనోహర్ లోకి శరత్ లు బాసటగా నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. పిన్న వయసులో కరోనా సమయంలో మృతి చెందిన రాము జ్ఞాపకార్థం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ లోకే మనోహర్, లోకే శరత్ లాంటి దాతల సహకారంతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. వీరి ఉదార స్వభావానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యుడు టక్కేగారి రాధాకృష్ణ, పాత్రికేయుడు మహావాది సతీష్ కుమార్ తో పాటు ఉపాధ్యాయులు బి వనిత, పి ఉమా, బి శంకర్, ఎం సుమలత, ఎస్ శ్రీనివాస్, టి శారద, వై నందు, కే శ్రీనివాస్, ఏ రాజేందర్, అవదానుల మాధురి, బి రమణ, జి ఉమా లు పాల్గొన్నారు.

## తెలంగాణలో టిడిపికి స్థానం లేదు



ఉద్యమకారుడు. సంగిశెట్టి క్రిస్టఫర్
భువనగిరి జులై 9 ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన టిడిపి పార్టీకి తెలంగాణలో స్థానం లేదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి.నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన మొదటి పార్టీ టిడిపి నే అని అలాంటి పార్టీని తెలంగాణలో బొంద పెట్టామని మళ్లీ ఆ పార్టీ తెలంగాణలో అడుగు పెట్టాలనుకోవడం అవివేకమని ఆయన అన్నారు ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణలో ఆ పార్టీకి స్థానం లేదని తెలంగాణ ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితులు లేరని.ఆయన అన్నారు గతంలో టిడిపి వల్లనే అనేకమంది బలిదానాలు చేసుకోవడం జరిగిందని అనేకమంది ఉద్యమకారులు జైలుకు వెళ్లడం జరిగిందని వారందరి ఉసురు తగిలి టిడిపి నామరూపాలు లేకుండా పోయిందన్నారు.

## బ్యాంక్ మేనేజర్ సుభాష్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 09 (చిక్కిరి శ్రీకాంత్)

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుభాష్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించిన బ్యాంకు మేనేజర్ సుభాష్ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో బ్యాంకు లావాదేవీల అవగాహన కార్యక్రమం బ్యాంకు మేనేజర్ సుభాష్ నిర్వహించడం జరిగింది మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

## పటేల్ రమేష్ రెడ్డికి గజమాలతో సత్కరించి అభినందనలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు





ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన పటేల్ రమేష్ రెడ్డి కి హైదరాబాద్ నందు గజ మాలతో సత్కరించి మంగళవారం అభినందనలు తెలుపుతున్న జిల్లా కాంగ్రెస్ ముస్లీం మైనారిటీ నాయకులు సాజిద్ ఖాన్, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, మాజీ కౌన్సిలర్ వల్దాసు దేవేందర్, పాలడుగు పరిశ రాములు, చింతమల్ల జితేందర్, గోపగాని గిరి, యాట వెంకన్న, తదితరులు ఉన్నారు.

## స్మశాన వాటికల దురాక్రమణలను ఆపండి



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి.విజేందర్ రెడ్డి ని మంగళవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ , టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలోని కుత్బుల్లాపూర్, మూసాపేట్ మండలాల పరిధిలోని మూసాపేట్, గాజులరామారం గ్రామాల సరిహద్దుల్లో ఉన్న సర్వే నంబర్ 348/1 గల పరికి చెరువును హిందూ, ముస్లిం స్మశాన వాటికలు దురాక్రమణలకు గురికాకుండా కాపాడాలని, ఇట్టి భూకబ్జా లపై సమగ్ర దర్యాప్తు చేసి భూకబ్జాదారుల పై చర్యలు తీసుకోవాల్సిందిగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి ని కోరారు. దానికి అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి , మాజీ మున్సిల్ వైస్ చైర్మన్ లక్ష్మా రెడ్డి , కాంగ్రెస్ నాయకులు క్రిష్ణా గౌడ్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## రచయిత మహమ్మద్ హుస్సేన్ ను భేషరత్ గా విడుదల చేయాలి

ఎం గిరి. డిమాండ్......
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



సామాజిక కార్యకర్త ఉద్యమకారుడు తల్లులు బిడ్డలు నవల రచయిత ,,మహమ్మద్ హుస్సేన్ ను భేషరతుగా విడుదల చేయాలి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్,కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో నివాసముంటున్న కామ్రేడ్ హుసేన్ ను ఈ రోజు ఉదయం ఐదు గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు టాటా సుమో వాహనంలో తీసుకెళ్లినట్టు తెలిసింది. కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు ఇది ముమ్మాటికీ రాజ్యం అవలంబిస్తున్న దుర్మార్గపు చర్య. పిడిత ప్రజల హక్కులకై నినాదించిన వారిని, అక్రమంగా అరెస్టులు చేయడం, కుట్ర పూరితంగా కేసులు మోపడం ప్రభుత్వాలకుఅలవాటే. సింగరేణి కార్మిక వర్గనికి సు పరిచితుడైనా కామ్రేడ్ హుసేన్ గత 10సంవత్సరాలు గా జమ్మికుంట లో అనారోగ్యం తో జీవిస్తున్నాడు. కామ్రేడ్ హుసేన్ వయసు రీత్యా పెద్దవాడు ఆయన వయసును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం బేషరతు కుటుంబ సభ్యులకి అప్పజెప్పాలని డిమాండ్ చేస్తున్న అక్రమ అరెస్టులను ప్రజల ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరుతున్నాం.

## ఎంబ్రాయిడింగ్ ట్రైనింగ్ సబిత కి ఘన సన్మానం

నాబార్డ్ సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘం గ్రూప్ వాళ్లకి ఉచితంగా ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది పెద్దపులినాగారంలో సబితకి ఘన సన్మానం
ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 09 (చిక్కిరి శ్రీకాంత్)





గ్రామ మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగిందిరంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో నాబార్డ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఎంబ్రాయిడింగ్ ఉచిత ట్రైనింగ్ 20 రోజులు పూర్తి చేసుకొని ప్రతి ఒక్కరు కూడా సర్టిఫికెట్లు పొందడం జరిగింది అలాగే ఎంబ్రాయిడింగ్ ట్రైనింగ్ చిత్రంగా ఇచ్చినందుకుగాను మహిళా సంఘం గ్రూపు వాళ్ళందరూ కలిసి సబితను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లావణ్య లింగం ముదిరాజ్ పాల్గొన్నారు సబిత మాట్లాడుతూ... నన్ను ఆప్యాయంగా అందరూ స్నేహపూర్వకంగా ఉండి మంచిగా ట్రైనింగ్ నేర్చుకున్నందుకు గాను అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు

## మదర్ తెరిస్సా సేవాసదనం నందు అన్న వితరణ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



ఎన్ టీ ఆర్ జిల్లా కంచికచర్ల వాస్తవ్యులు కుంద కృష్ణయ్య కస్తూరి మనుమరాలు కుంద జ్యేతశ్రీ పుట్టినరోజు సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము దివ్యాంగుల పునరావాస కేంద్రమునందు అన్న వితరణ చేసినారు.కుంద జ్యేతశ్రీ నీకు పుట్టినరోజు శుభాకాంక్షలు, నీవు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నీకు మంచి ఆరోగ్యము ఇవ్వాలని,మంచి జ్ఞానము ఇవ్వాలని మానసిక దివ్యాంగ పిల్లల తరుపున దేవుని ప్రార్థిస్తున్నాము.కుంద కృష్ణయ్య కస్తూరి మీ మానవరాలి పుట్టినరోజు నుమానసిక దివ్యాంగ పిల్లల మధ్య జరుపుకోవాలని వారికి అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423.

## ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
ప్రజా గొంతుక మేడ్చల్-మల్కాజిగిరి



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ మంగళవారం రోజున జవహర్ నగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఆయుష్ విభాగం, ఎమర్జెన్సీ అండ్ డ్రెస్సింగ్, ఇమ్యూ నైజేషన్ , ఫార్మసీ, ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషెంట్ రూమ్ లను కలియతిరిగారు. ఇన్ పేషెంట్ రూమ్ ను పరిశీలించి రిజిస్టర్లను తనిఖీ చేశారు. వైద్యాధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు మరింత వైద్య సేవలు అందించాలన్నారు. ఎంతమంది షుగర్, బిపి ఇతర వ్యాధులతో ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఎంతమందికి షుగర్ బిపి టాబ్లెట్స్ ఇస్తున్నారని, స్టాక్ ఎంత మేరకు అందుబాటులో ఉందని ఆరా తీశారు. అయిపోయిన వెంటనే మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా బీపీ షుగర్ టాబ్లెట్లు ఇవ్వడం జరుగుతుందని ప్రజలకు తెలియపరిచేలా అవగాహన కల్పించాలన్నారు. ల్యాబ్ లో ఉన్న పరికరాలను వాటి పనితీరును వైద్య సిబ్బంది వివరించారు. ఆరోగ్య కేంద్రంలో కుటుంబ నియంత్ర ఆపరేషన్లు జరుగుతున్నాయా లేదా అని కలెక్టర్ ఆరా తీయడం జరిగింది. అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నందున కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిపించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. పీహెచ్ సీలోనార్మల్ డెలివరీ పెంచాలని అన్నారు. బ్లడ్ టెస్ట్, షుగర్ టెస్ట్ లే కాకుండా మరికొన్ని టెస్ట్ లను చేయడానికి ల్యాబ్ లను ఏర్పాటు చేయాలని డిఎం అండ్ హెచ్వో ను కోరారు . మధ్యాహ్నం రెండు గంటల తర్వాత ఏహెచ్ మల్కాజ్గిరిలో అత్యవసర డెలివరీలు నిర్వహించాలని కలెక్టర్ వైద్యాధికారులను కోరారుఅనంతరం జవహర్ నగర్ లో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపడుతున్న నిర్మాణం పనులను అడిగి తెలుసుకున్నారు.10వ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్ ఇవ్వడం జరిగిందా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఏఏ ఆటలంటే ఇష్టమని అడిగారు, విద్యార్థులు క్రికెట్ కబడ్డీ వాలీబాల్ అంటే ఇష్టమని కలెక్టర్కు తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులకు మంచి చదువులు చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని పిల్లలకు హితబోధ చేశారు. డిజిటల్ బోర్డు ద్వారా విద్యా బోధన జరుగుతుందని ఉపాధ్యాయులు కలెక్టర్ కు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని ఉపాధ్యాయులను కోరారు. పాఠశాలల్లో డైనింగ్ హాల్ , త్రాగునీరు, వాష్ ఏరియా, లాంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు అనంతరం కలెక్టర్ జవహర్ నగర్ లోనీ ప్రభుత్వ భూములను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, జిల్లా వైద్యాధికారి రఘునాథ స్వామి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, డి డబ్ల్యూఓ కృష్ణారెడ్డి, ఎమ్మార్వో సుచరిత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలు హాస్పటల్లో చికిత్స పొంది ప్రభుత్వ సహాయం కొరకు మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్కకి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసిన చిలుకూరు గ్రామానికి చెందిన రావిరాల లక్ష్మిబికి మంజూరైన చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ కిసాన్ సేల్ అధ్యక్ష దుంప వెంకటేశ్వర రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరి వంశీకృష్ణ, బొమ్మ కంటి హరిబాబు, సంపసాల రామకృష్ణ మరియు వివిధ హోదాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## సామాజిక రుగ్మతలను రూపుమాపడంలో
# పాట పాత్ర గొప్పది



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంట ఫ్యాకల్టీ ఫోరం నిర్వహణలో "పాట, పద్యం–సామాజిక స్పృహ" అంశముపై తెలుగు అధ్యాపకులు రేన ఈశ్వరయ్య ప్రసంగించారు.సమావేశాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. రాజశేఖర్ ప్రారంభిస్తూ వరుస సమావేశాలను నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ ఫోరం కన్వీనర్ ఎడమ శ్రీనివాసరెడ్డి అభినందించారు, సామాజిక స్పృహను పెంచడంలో పాట ప్రాముఖ్యత గొప్పదని చెప్పారు.శ్రమ నుండి పాట పుట్టిన విధానం, వివిధ సామాజిక ఉద్యమాలలో పాట నిర్వహించిన పాత్ర, తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమాలలో పాట యొక్క ప్రాముఖ్యత, తెలుగు సమాజంలో వివిధ దశలలో సామాజిక స్పృహను కలిగించడంలో పాట ఏ రకంగా తోడ్పడిందో ఈ విషయాలన్నింటినీ తెలుగు సాహిత్యకారులను ఉటంకిస్తూ, సందర్భానుసారంగా పాటలను పాడుతూ పద్యాలను చదువుతూ ఈశ్వరయ్య గంటసేపు ప్రసంగించారు. ఈశ్వరయ్య ప్రసంగంపై స్పందిస్తూ ఫ్యాకల్టీ ఫోరం కన్వీనర్,ఎడమశ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సాహిత్య ప్రయోజనము, దానిలో పాట ప్రాముఖ్యత,దాన్ని సామాన్య ప్రజలకు చేరవేయడానికి అధ్యాపకులు పబ్లిక్ ఇంటలెక్చువల్సుగా ఉండాల్సిన అవసరాన్ని, పాత్రికేయులు, బోధనా రంగంలో ఉన్నవాళ్లు సాంస్కృతిక ఉద్యమకారులుగా ఉండాలన్న ఆశయాన్ని వ్యక్తపరిచారు.తర్వాత విద్యార్థులు,అధ్యాపకులు అడిగిన ప్రశ్నలతో చర్చ కొనసాగింది. సమావేశంలో అధ్యాపకులు సుజాత, సువర్ణ, స్వరూపారాణి, సుష్మ మమత, అనూష, రమేష్, శ్రీనివాసరెడ్డి, రవి, ప్రశాంత్, సాయి కుమార్, అరుణ్, విద్యార్థులు మరియు కొద్దిమంది మీడియా మిత్రులు కూడా పాల్గొన్నారు.కళాశాల కామర్స్ అధ్యాపకులు, బల్గూరి మహేందర్ రావు వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

## పల్లెర్ల నుండి వేమలకొండ స్టేజ్, వరకు బి.టి రోడ్డు మర్మతులు తక్షణమే చేపట్టాలి







ప్రజా గొంతుక న్యూస్/యాదాద్రి

ఆత్మకూరు మండలం పరిధి లో పల్లెర్ల నుండి వేములకొండ స్టేజ్ వరకు ధ్వంసమైన బీటీ రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని , స్టేజి నుండి ఆత్మకూరు వరకు డబల్ రోడ్డు వేయాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. జిల్లా కమిటీ పిలుపుమేరకు పోరుబాట కార్యక్రమంలో భాగంగా పల్లెల గ్రామంలో మంగళవారం పల్లెర్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో గుంతలు పడి ప్రజలకు ఇబ్బంది అవుతున్న రోడ్డును వెంటనే మరమ్మతులు చేపట్టాలని నూతన రోడ్డును వేయాలని నిరసన వివిధ గ్రామాలకు సంబంధించిన అనేకమంది ప్రయాణికులు కార్మికులు విద్యార్థులు వృత్తిదారులు రైతులు ప్రయాణం చేస్తున్న పరిస్థితి ఉన్నదని రోడ్డు మొత్తం ధ్వంసమై వెళ్లడానికి ఇబ్బందులు పడుతూ అనేక ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వ అధికారులు పలుమార్లు రోడ్డు విషయంలో వారి దృష్టికి తీసుకుపోయిన గత నాలుగైదు సంవత్సరాలుగా పట్టించుకోవడంలేదని గత ఎమ్మెల్యే గారు కూడా రోడ్డు విషయంలో పట్టించుకోలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఈ రోడ్డు ప్రజలందరికీ వివిధ గ్రామాల ప్రజలకు ప్రధాన రోడ్డుగా మారిందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించగలరు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు మండల కమిటీ సభ్యులు రచ్చ గోవర్ధన్, గ్రామ కార్యదర్శి గుండబోయిన స్వామి, మండల కమిటీ సభ్యులు నాయని కృష్ణారెడ్డి, నాయినిరామ్ రెడ్డి, యాదిరెడ్డి, రోషి రెడ్డి, ఎరుకల చంద్రయ్య, లోడి గోపాల్, కానుకుంట్ల నరసింహ, సంఘపాక నరసింహం, గుండబోయిన మహేష్, వట్టిప్పల ఐలయ్య, మేడి బాబు తదితరులు పాల్గొన్నారు

## విద్యాహక్కు చట్టాన్ని అమలుచేసి గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలను తక్షణమే రద్దు చేయాలి- చేకూరి గణేష్ మాదిగ



ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా విద్యాధికారి బి. బిక్షపతికి వినతి పత్రం అందజేశారు.అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ మాట్లాడుతూ నల్గొండ జిల్లా పరిధిలో ఉన్నటువంటి ప్రతి ప్రైవేట్ పాఠశాలలో విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి పేద విద్యార్థిని విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్లను అమలు చేయాలని అదేవిధంగా గుర్తింపు లేని ప్రతి ప్రైవేటు పాఠశాలను మరియు అర్హతలేని ఉపాధ్యాయుల చే విద్యా బోధన చేస్తున్నటువంటి పాఠశాలలను అధిక ధరలకు పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నటువంటి పాఠశాలలను మరియు కనీస మౌలిక వసతులు లేని పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని అలాగే అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రతి పాఠశాలపై చర్య తీసుకుని వాటి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ముదిగొండ వెంకటేశ్వర్లు మాదిగ,ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా కన్వీనర్ నారపాక అంజి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి



టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కమిటీ
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ కు వినతి పత్రం ఇచ్చిన జర్నలిస్టులు ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు వృత్తిలో భాగంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. వొడితల ప్రణవ్ జర్నలిస్టులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జర్నలిస్టుల ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను,ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేసిందని రానున్న రోజుల్లో కూడా జర్నలిస్టు సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని ప్రణవ్ తెలిపారు. మీ యొక్క సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని ప్రణవ్ జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల యోహన్ అయితే రాధాకృష్ణ ఖాజా ఖాన్, దొడ్డే రాజేందర్ ప్రసాద్, ఏబూసి సంపత్, కోక్కుల శ్రీరామ్, టి. రాజు, అంబాల శ్రీరామ్, అంబాల రాజు, రఫీ, రవి కృష్ణ, పెద్ది సంతోష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## డి.ఎస్.పిని కలిసిన దళిత సంఘాలనేతలు.



ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబ గద్వాల.జోగులాంబ జిల్లాలోని ఎస్సీ,ఎస్టీకేసులకుసంబంధించిన బాధితులకు కొన్నినెలలనుండినష్టపరిహారం అందడం లేదని, బాధితులపక్షానగద్వాల డిఎస్పిని,దళితసంఘాల,నేతలు కలిశారు.ఎస్సీ /ఎస్టీ కేసులకు సంబంధించినటువంటి సమస్యలనుత్వరితగతిన కేసులు విచారణ చేసి దోషులకు శిక్ష పడేటట్టు చేయాలనిఅలాగేప్రభుత్వంఅందించేనష్టపరిహారాన్నిసకాలంలోఅందించి బాధితులకు అండగా నిలబడాలని వారు డి.ఎస్.పి నీ కోరారు.ఈకార్యక్రమంలోశ్రీనివాసులు మాల మహానాడు రాష్ట్రనాయకులు,అశోక్ మాదిగ,జిల్లాఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, ఇమ్మానియేల్ మాదిగ జిల్లాసీనియర్,నాయకులు, ఆంజనేయులు మాదిగ జిల్లా సీనియర్ నాయకులు, ఉషన్న మాజీ ఉద్యోగి,పర్థిపురం యుగంధర్, మేస్త్రి కృష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

## మీరు చేస్తే సంసారం.. మేము చేస్తే ఇంకొకటా..? బీఅర్ఎస్ నేతలకు ఎమ్మెల్యే వంశీకృష్ణ స్ట్రాంగ్ కౌంటర్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- పార్టీ ఫిరాయింపులపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలు చేస్తోన్న విమర్శలకు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లాలో సీఎం అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపుల పాల్పడిందే మొదట బీఆర్ఎస్ పార్టీ అని, మీరు చేస్తే సంసారం మేము చేస్తే ఇంకొకటా..? అని దిమ్మ తిరిగే కౌంటర్ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దందాలు, కాంట్రాక్టర్ల కోసం ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరారని కానీ ఇప్పుడు ప్రజా పాలన కోసం ఆ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ప్రజలతో పేగు బంధాన్ని తెంచుకుందే కేసీఆర్ అని ఇప్పుడు ఏ మొఖం పెట్టుకుని ఆయన పాదయాత్ర చేస్తాడని ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు మనుగడ లేదని, గల్లీలో మొహం లేకనే కేటీఆర్, హరీష్ రావు, ఎంపీ సురేష్ రెడ్డిలు ఢిల్లీ బాట పట్టారని అయన ఎద్దేవా చేశారు.

బీజేపీతో ఫ్రెండ్‌షిప్ కోసం ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేయడానికి సిద్ధపడ్డారని అయన సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక ఎంపీ సీటు అయినా గెలిచారా..? ఏ మొఖం పెట్టుకొని మంగళవారం ఢిల్లీలో ప్రెస్ మీట్ పెట్టారని నిలదీశారు. ప్రజా పాలన, సంక్షేమ పథకాలు చూసి అందులో భాగస్వాములు కావడానికే ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడట్లేదని క్లారిటీ ఇచ్చారు. ఎన్నికలు వస్తేనే కేసీఆర్ యాత్రలు చేస్తాడని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేండ్లలో ఆయన ఏ జిల్లాలో పర్యటించలేదని విమర్శించారు. పదేళ్లు తెలంగాణ సొత్తును మొత్తం దోచుకపోయారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేపట్టాడని, దాన్ని చూసి ఓర్వలేకనే మా పైన బురద జల్లుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఫైర్ అయ్యారు.

## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కు మంత్రి పదవి రావాలని కోరుతూ మైసమ్మ తల్లికి మొక్కుకున్న ఓబీసీ అధ్యక్షులు ఉప్పలయ్య గౌడ్



ప్రజా గొంతుక న్యూస్/ యాదాద్రి

ఆత్మకూరు ఎం: బడుగు బలహీన వర్గాల సంక్షేమం , ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే, ఆపదలో ఉన్నవారికి అన్నగా తోడు నిలిచే బీసీ నాయకుడు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ శ్రీ బీర్లా అయిలయ్య ఎంఎల్ఏ గా గెలవాలని త్వరలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే మంత్రి మండలి విస్తరణలో గౌరవ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారికి సముచిత మంత్రి పదవి దక్కాలని చౌటుప్పల్ దగ్గర ప్రాంతంలో ఉన్న భక్తుల కొంగు బంగారం అయిన ఆదోని మైసమ్మ తల్లికి ఒడిబియ్యం పోసి గతంలో మునుగోడు ఉప ఎన్నికల సందర్భంలో ఆ ప్రాంత ఇంచార్జి గా ఉన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్లా ఐలన్న గారికి ఎంఎల్ఏ టికెట్ రావాలి గెలవాలని స్థానిక ఆదోని మైసమ్మ తల్లిని కోరుకోవడం ఆ తల్లి దీవెనలు,నియోజక వర్గ ప్రజల ఆశీస్సులతో టికెట్ రావడం ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది అదే నమ్మకంతో మళ్ళీ ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల. అయిలయ్య ప్రజా ప్రతినిధులు గా ప్రజలకు మరిన్ని సేవలు మంత్రిగా చేసేందుకు వారిని గౌరవ సిఎం రేవంత్ రెడ్డి గారికి, మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి పెద్ద మనసు ఇవ్వాలని కోరుకుంటూ చౌటుప్పల్ ఆదోని మైసమ్మ తల్లికి కుటుంబ సభ్యులతో కలిసి ఒడి బియ్యం పోసి మొక్కులు మొక్కుకొని తీర్చుకున్నాం.

## కార్మికుల హక్కులను కాపాడేది ఏఐటీయూసీ మాత్రమే



రాష్ట్ర అధ్యక్షులు – యూసఫ్
ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

పొట్లూరి నాగేశ్వర రావు భవన్ ఏఐటీయూసీ కార్యాలయంలో మంగళవారం జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు స్వామి అధ్యక్షతన జరిగింది.సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ఎం. డి.యూసఫ్ , మున్సిపల్ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యేసురత్నం,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాపాడేది ఏఐటీయూసీ మాత్రమే అని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత మనదేఅని నేడు భవన నిర్మాణ రంగం లో కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కార మార్గాలను అన్వేషిస్తు,పారిశ్రామిక రంగంలోని కార్మికులకు అండగా వుండాలని రానున్న రోజుల్లో మన ఉద్యమాలను ఉదృత పర్చాలని తద్వారా కార్మికలోకానికి మనం అండగా నిలుస్తుందని తెలిపారు. ఏసురత్నం మాట్లాడుతూ....మున్సిపల్ కార్మికులకు నూతన జీవో ప్రకారం 25000 రూపాయలు జీతం ఇవ్వాలని , నైట్ డ్యూటీలు మహిళా కార్మికులకు వేయొద్దని,అందుకు ఎల్లవేళలా ఏఐటీయూసీ కార్మికులకు అండగా వుంటుందని తెలిపారు.ఉమా మహేష్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు 15000 ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని, నేడు ఎంతో మంది నిరుద్యోగులు అప్పో సొప్పో చేసి ఫైనాన్స్ తీసుకొని కార్ కొని తమ కుటుంబాన్ని పోషించుకుంటున్న క్యాబ్ డ్రైవర్లకు కూడా రేషన్ కార్డులు మంజూరు చేయాలని,భవన నిర్మాణ కార్మికులకు ఉన్నట్టే క్యాబ్ డ్రైవర్లకు కూడా లేబర్ కమిషన్ నుండి కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కౌన్సిల్ సమావేశంలో జిల్లా సమితి కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు మున్సిపల్ రంగం జిల్లా అధ్యక్షులు రాములు,గౌరవ అధ్యక్షులు రవి చందర్,హరినాథ్ రావు,మహేందర్,ఆటో యునియన్‌నాయకులు రమేష్,మహేందర్,శ్రీనివాసులు,తులసి,వెంకటరమణ,శంకర్,ప్రవీణ్‌తదితరులు పాల్గొన్నారు.

# మీ నాయకులు పోతుంటే ఢిల్లీలో ఏం చేస్తున్నావ్ కేటీఆర్!..వి.చత్రు నాయక్ ఫైర్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- తమ నాయకులు పోతుంటే కేటీఆర్ ఢిల్లీలో ఏం చేస్తున్నాడో అర్థం కావడం లేదని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా కేటీఆర్ మాట్లాడుతున్నారని, ఆయన మంచి అపోజిషన్ లీడర్ గా పేరు తెచ్చుకోవాలని యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు వి.చత్రు నాయక్ అన్నారు.మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలపై విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం యూపీఏ ప్రభుత్వ హయాంలో ఫిఫెక్షన్ లా తీసురావడం జరిగిందని, వాటిని 2014 తర్వాత బీజేపీ, బీఆర్ఎస్ లు పూర్తిగా తుంగలో తొక్కాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసిందని, గతంలో ఓటింగ్ తో బిల్లులు పాస్ చేయాలంటే ప్రతిపక్ష పార్టీలతో చర్చలు జరిపేవారు కానీ చేర్చుకునే వారు కాదని, ఆ సంస్కృతిని తీసుకొచ్చింది మహానాయకుడు కేసీఆర్ అని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో మ్యాజిక్ నంబర్ దాటాక కూడా ఇతర పార్టీ లీడర్లను భయభ్రాంతులకు గురి చేసి జాయిన్ చేసుకున్న ప్రక్రియ బీఆర్ఎస్, బీజేపీలదేనన్నారు. ఇందులో ఒక్కో పార్టీది ఒక్కో స్టైల్ అని, ఒకపక్క బీజేపీ ఈడీ, సీబీఐలతో దాడులతో భయపెట్టి చేర్చుకుంటే, మరోపక్క కేసీఆర్ తెలంగాణలో ఏ పార్టీ ఉండకూడదు అనే నియంతృత్వ పోకడలతో జాయిన్ చేసుకున్నారని అయన విమర్శించారు. ఇక కేటీఆర్ ఢిల్లీలో ఉండి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్టుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లో హామీలు నెరవేర్చలేదని కేటీఆర్ చెప్పడానికి అర్హత లేదని, ప్రజలు చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి హామీలు అమలుచేయాలనే చిత్తశుద్ధితో ఉంది కాబట్టే ప్రజా పాలనలో భాగంగా ప్రతీ గ్రామానికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవాలనే ప్రయత్నం చేసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ గత పదేళ్లలో ఎన్ని జీవోలు ఇచ్చారు. ఎన్ని చీటెడ్ జీవోలు ఇచ్చారు. ఎంత డబ్బు ఖర్చుపెట్టారు అని ప్రజలకే కాదు ప్రతిపక్షాలకు సైతం తెలియని స్థితిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, 65 వేల కోట్ల అప్పు నుండి 9 లక్షల పై చిలుకు అప్పుకు తీసుకొచ్చారని, ఎన్నికల సమయంలో 4 లక్షల కోట్లే అనుకుంటే.. అధికారంలోకి వచ్చాక 100 రోజులు సచివాలయంలో కూర్చొని ప్రక్షాళన చేస్తే 9 లక్షల కోట్ల పై చిలుకు అప్పులు ఉన్నాయని క్లారిటీ వచ్చిందని ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి డిసెంబర్ నెలలోనే రుణమాఫీ చెస్తామని చెప్పారని కేటీఆర్ అంటున్నారని, మీరు ఏమైనా మిగిలించి పోతేనే కదా రుణమాఫీ చేసేది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ చేయాలంటే ఎంత డబ్బు కావాలో మాకంటే మీకే బాగా తెలుసని, ఎందుకంటే రైతులకు ఎగ్గొట్టి పోయింది మీరేనని అన్నారు. రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి సాక్షిగా ఆగస్ట్ 15న రుణమాఫీ చేస్తానని చెప్పిన మాటలకు కట్టుబడి ఉన్నాడని, ఆ విధంగానే ప్రణాళికలు రచిస్తున్నారని చెప్పారు. కానీ మీరే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మీరు ప్రజలకు మంచి పాలన చేసుంటే ఇంత ఘోరంగా ఓడిపోయేవారు కాదని, అయినా మీ నాయకులు పక్క పార్టీలకు పోతుంటే కాపడుకోవాల్సింది పోయి నువ్వు ఢిల్లీలో ఏం చేస్తున్నావో అర్థం కావట్లేదని ఎద్దేవా చేశారు. మాకు చేర్చుకోవాల్సిన అవసరం లేదని, మాకు కమ్యూనిస్టులతో కలిపి 65 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, మీరు పదేళ్ల పాలనలో ఎమ్మెల్యేలకు ఆత్మగౌరవం లేకుండా.. భయభ్రాంతులకు గురిచేసి పని చేయించుకున్నారని, అందుకే పార్టీ మారాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మీ పాలనలో నలిగిపోయి, మీ మీద ద్వేషంతో.. స్వేచ్ఛను కోరుకొని పార్టీ మారుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని, వరదలు వచ్చిన సమయంలో ఎన్నో చెరువులు వచ్చి కలుస్తుంటాయని మేము ఆపడానికి ఉండదని చెప్పారు. ముఖ్యమంత్రి కొత్తగా జాయిన్ అయ్యే వాళ్లకి మంత్రి పదవులు రావని చెప్పినా కూడా వచ్చి జాయిన్ అవుతున్నారని, ఈ పరిస్థితికి కారణం నువ్వు మీ నాయన కేసీఆర్, హరీష్ రావు అని చెప్పారు. ఇక కేసీఆర్ ఫామ్ హౌజ్ లో ఉండి ఎవరికి కలవలేదని, నీ దగ్గరకి వస్తే యువరాజు కన్నా ఎక్కువ యాక్టింగ్ చేసేవాడివని, ఇక సచివాలయంలో ఎవరు లేక వారి భాదలు చెప్పుకోలేక గోసలు పడ్డారని తెలిపారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఇంటి దగ్గరకి ఎవరు వెళ్లిన కలుస్తారని, అపాయింట్ మెంట్ లేకుండా వెళ్లినా కూడా డైరెక్ట్ గా లోపలికి పిలిచి మాట్లాడుతారని అయన అన్నారు. ఆరు గ్యారెంటీలు నెరవేర్చాలనే పట్టుదలతో ఉన్నది వాస్తవమని, అడ్డగోలుగా కుటుంబం మొత్తం దండుకొని వెళ్లారని, ఇప్పుడు ఏం తోచక ఢిల్లీలో దాక్కొని ప్రెస్ మీట్ పెడుతున్నారని అన్నారు. అలాగే మీరు మీటింగ్ లు పెడితే కూడా మీ ఎమ్మెల్యేలు రావడం లేదంటే వారికి మీ మీద ఎంత గౌరవం ఉందో ప్రజలకు అర్థం అవుతుందన్నారు. ఈరోజు చాలా మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ లోకి రావాలని కోరుకుంటున్నారని, ప్రజా ప్రతినిధులు స్వేచ్ఛని కోరుకుంటున్నారని తెలిపారు. అలాగే రాహుల్ గాంధీ ఆస్కార్ యాక్టింగ్ చేస్తున్నాడని కేటీఆర్ మాట్లాడుతున్నారని, రాహుల్ గాంధీ ప్రతిపక్ష నాయకుడిగా ఆయన బాధ్యత సక్రమంగా నిర్వహిస్తే.. బీజేపీ వాళ్లు దానిని హిందూ ధర్మానికి ఆపాదించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆయన స్పీచ్ వింటే ఎక్కడా కూడా హిందువులకు వ్యతిరేఖంగా మాట్లాడినట్టు లేదన్నారు. బీజేపీ కూడా ఈ సారి కొద్దిలో తప్పించుకుందని, వచ్చేసారి కేటీఆర్ సహా బీజేపీ వాళ్లు తీర్థయాత్రలకు వెళ్లి చిడతలు వాయించుకునే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఈ దేశంలో నంబర్ వన్ యాక్టింగ్ చేయగల నాయకుడు ఒక్క కేసీఆర్ గారేనని, వన్ మ్యాన్ షో చేస్తాడని, మాది ప్రజాస్వామ్య పార్టీ అని, మాకు యాక్టింగ్ చేయాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందని, దానికోసం రేవంత్ రెడ్డి అహర్నిషలు కష్టపడుతున్నారని స్పష్టం చేశారు. మీ పాలనలో టీఎస్పీఎస్సీని పేపర్ లీకులు చేసి ఆగం పట్టించారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి పూర్తి ప్రక్షాళన చేసి ఈ ఏడాది డిసెంబర్ లోపు అన్ని పరీక్షలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఇక కేటీఆర్ మాటలు పట్టించుకోవద్దని, ప్రజాపాలనలో అందరికీ న్యాయం జరుగుతుందని చెప్పారు. కేటీఆర్ మంచి మాటలు మాట్లాడి, మంచి అపోజిషన్ లీడర్ గా పేరు తెచ్చుకోవాలని యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు వి.చత్రు నాయక్ కోరుకున్నారు.

## 200 రోజులు గడుస్తున్న రైతులకు రుణమాఫీ చేయని ప్రభుత్వంలి



ప్రజా గొంతుక న్యూస్/ యాదాద్రి

ఆత్మకూరు మండల కేంద్రంలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీలా పేరుతో కాలయాపన చేయడాన్ని బీజేపీ కిసాన్ మోర్చ నిరసిస్తుంది. ఇది యావత్ తెలంగాణ రైతులను మోసం చేయడమేనని బిజెపి కిసాన్ మోర్చా భావిస్తుంది. ప్రధానంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు పైబడిన రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పేరుతో నెరవేర్చకపోవడం దురదృష్టకరం మేనిఫెస్టోలో విధంగా కాకుండా సబ్ కమిటీల అభిప్రాయాల పేరుతో. కాలయాపన చేయడం విడ్డూరం. రెండు లక్షల రూపాయల రుణమాఫీ విషయంలో ప్రభుత్వం అధికారంలోకి 200 రోజులు గడుస్తున్నా ఈ ప్రభుత్వం ఇంకా రైతులను గందరగోల పరుస్తూనే ఉంది. రుణమాఫీ కానీ కారణంగా రైతులు తలదించుకోవాల్సి వస్తుంది. ఇక కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు అందిస్తాం అన్న ఆర్థిక తోడ్పాటు ఈ ప్రభుత్వం నోరు మెదపకపోవడం దుర్మార్గం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆంబోజు ఆంజనేయులు గారి ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాశీనాథ్ గారు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండా సత్యనారాయణ గారు, బీ జే వై ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి గారు, బి జె వై ఎం మండల ప్రధాన కార్యదర్శి మహేష్ గారు,సోషల్ మీడియా కన్వీనర్ సాయి, బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య,అశోక్ రెడ్డి,వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ చర్ల కమిటీ ఆధ్వర్యంలోఎమ్మార్వో కు వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం భారతీయ జనతా పార్టీ చర్ల కిసాన్ మోర్చా మండల కిసాన్ మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం ఐదు డిమాండ్స్ పై ఇవ్వటం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయటాన్ని బిజెపి కిసాన్ మోర్చా తీవ్రంగా నిరసిస్తుంది. ఇది యావత్ తెలంగాణలో రైతులను మోసం చేయడమేనని బిజెపి భావిస్తుంది. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రూపాయల వ్యవసాయ రుణాన్ని తక్షణం మాఫీ చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో కట్టుబడి రైతు భరోసా పేరుతో సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు రైతు భరోసా క్రింద ఖరీఫ్. ర బి.సీజన్ కలుపుకొని 15 వేల రూపాయల ఆర్థిక తోడ్పాటును అందించాలి. కౌలు రైతులకు సైతం ఎన్నికల సమయంలో ప్రభుత్వం చెప్పిన విధంగా సంవత్సరానికి 15 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించాలి. వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని సంవత్సరానికి 12000 రూపాయలు చొప్పున వెంటనే అమలు చేయాలి. తెలంగాణలో ప్రధానమంత్రి పంటల బీమా యోజన వెంటనే అమలు చేయాలి. వెంటనే ఈ ప్రభుత్వం స్పందించకపోతే రైతులు తరఫున ఉద్యమానికి సిద్ధంగా ఉంది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సాదం లోకనాథం చర్ల మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు పగడాల శ్రీధర్ బాబు చర్ల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కన్నారావు మండల ప్రధాన కార్యదర్శి పుగాకు పూర్ణచందు బూత్ అధ్యక్షులు చిడెం లీల కృష్ణ మోహన్ రావు మరియు బండా మధు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల13,14,15 తేదీలలో నకిరేకల్ లో జరిగే ఎస్ఎఫ్ఐ శిక్షణ జయప్రదం చేయండి,




ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని డిండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్ నాయక్,బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ పోరాటాల పురిటి గడ్డ అయినటువంటి నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణములో విద్యార్థి ఉద్యమానికి నాంది అని అన్నారు.ఈ సందర్భంగా 200 మంది విద్యార్థి ప్రతినిధులు ఈ శిక్షణ తరగతులకు హాజరవుతారని అన్నారు.శిక్షణ తరగతులలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్య వ్యతిరేక విధానాలపై శాస్త్రీయ విద్యా విధానాన్ని వాక్రికరిస్తూన్న ప్రభుత్వాలపై విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యలు సవాలపై భవిష్యత్ కార్యక్రమాల గురించి చర్చించడం జరుగుతుందని అన్నారు.అదేవిధంగా ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతి కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంటు 7900 కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేసి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ఆదుకోవాలని ప్రైవేటు విద్యాసంస్థలను క్రమబద్ధీకరణ చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని అన్నారు.రాబోయే రోజుల్లో దేశ భవిష్యత్తు విద్యార్థులే కాబట్టి ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డిండి మండల కార్యదర్శి కాత్రావత్ దేవేందర్,వెంకటేష్, శ్రీకాంత్,అక్షయ్ రాకేష్, హనుమంతు,వైష్ణవి,శివ లీల, మంజుల,రాకేష్,చరణ్,నవీన్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదిగల బస్తీ బాటను విజయవంతం చేయాలి

### /వసుకుల గణేష్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

ఈ నెల 10వ తేదీన గాన రాష్ట్ర మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవి వ్యాప్తంగా చేపట్టనున్న మాదిగల బస్తీ బాటను విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ సంస్థాన్ నారాయణపురం మండల ఉపాధ్యక్షుడు వసుకుల గణేష్ పిలుపునిచ్చారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడాతూ. రాష్ట్రంలో మాదిగల జనాభా దామాషా ప్రకారం 12శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 12శాతం రిజర్వేషన్ల సాధనకై పిడమర్తి రవి మాదిగల బస్తీ బాట చేపట్టారన్నారు. నెల 10వ తేదీన హైదరాబాద్ కంటోన్మెంట్ లో ప్రారంభమయ్యే మాదిగల బస్తీబాటకు మాదిగ విద్యార్థులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## గోపాల్ పేట:-

## పశు వైద్య శాల అటెండర్ మృతి



గోపాల్ పేట్ మండల కేంద్రంలో పశువైద్యశాలలో పనిచేస్తున్న అటెండర్ రాములు 32 సంవత్సరాలు లివర్ వ్యాధితో మృతి చెందాడు. సహ ఉద్యోగులు తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తి మండలం అర్జకుల గ్రామానికి చెందిన రాములు 2013 నుంచి మండల కేంద్రంలో ని పశు వైద్యశాలలు అటెండర్ గా విధులు నిర్వహిస్తున్నాడు ఇతడు గత కొంతకాలంగా లివర్ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ ఈనెల ఒకటో తారీకు నుంచి సెలవు పెట్టి హైదరాబాదులోని నిమ్స్ లో చికిత్స పొందుతున్నాడు జబ్బు తీవ్రమై మంగళవారం ఉదయం రాములు మృతి చెందాడు మృతుడికి భార్య ఉంది.

## ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



బీజేపీ జిల్లా నాయకులు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసిల్దార్ కు మెమోరండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గణపురం వెంకటయ్య గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,మాజీ సర్పంచ్ డాక్టర్ జానకి రామ్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య,మండల పార్టీ అధ్యక్షులు జెమిని సూర్యకాంత్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోయినీ భీమయ్య,సీనియర్ నాయకులు సిహెచ్ చంద్రలింగం,సురేందర్ గౌడ్,కిసాన్ మోర్చా మండలం అధ్యక్షులు వార్ల ప్రవీణ్, ఓబిసి మండల అధ్యక్షులు మహేష్,మండల కోశాధికారి కాటన్ పల్లి మహిపాల్,చెల్లాపూర్ మండల కార్యదర్శి కొండ ఆంజనేయులు, వార్వల్ల అంజిలయ్య,సంతోష్ గౌడ్, భిజ్జారం రామచంద్రయ్య,తిర్మలాపూర్ కృష్ణయ్య,కుసుమసముద్రం వెన్న చెడు రాజు,వెన్న చెడు బుగ్గయ్య,అంతారం హనుమంతు,పుట్టపాడు సంగ్రమోని మల్లేష్,వెంకటేష్ గౌడ్,జక్లపల్లి కృష్ణయ్య,ఇప్పాయిపల్లి కొత్తపల్లి వెంకటయ్య,ప్రభాకర్,గాదె మల్లేష్,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాసే కేంద్ర ప్రభుత్వ చర్యలను ఎండగడదాం

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు ఏఐటీయూసీ జెండాను బాలరాజు ఆవిష్కరణకాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కారించాలి




ప్రజా గొంతుక /జులై 09(రంగా రెడ్డి జిల్లా బ్యూరో

కార్మిక హక్కులను కాలరాసే కేంద్ర ప్రభుత్వ చర్యలను ఎండగట్టాలని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు పిలుపునిచ్చారు.మంగళవారం నాడు ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం శంషాబాద్ పట్టణంలోని సిగ్నేచర్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్ బాలరాజు తోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ పాల్గొన్నారు.అంతకుముందు ఏఐటీయూసీ జెండాను బాలరాజు ఆవిష్కరించారు అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఏమైనా కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను నీరుగార్చి కోడ్ లోకి తెచ్చి హక్కుల్ని లేకుండా చేసిందని ఆయన విమర్శించారు.కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని నాయకులకు ఆయన పిలుపునిచ్చారు.సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమట్ల జంగయ్య మాట్లాడుతూ జిల్లాలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల మీద ఏఐటియుసి ఆధ్వర్యంలో బలమైన కార్మిక పోరాటాలు నిర్వహించాలని ఆయన సూచించారు ఏఐటియుసి పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ వైపు నుండి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ మాట్లాడుతూ జిల్లాలో లక్షలాది మంది కార్మిక వర్గం ఉన్నదని వారందరినీ సంఘటితం చేయాల్సిన బాధ్యత జిల్లా ఏఐటీయూసీ సంఘం పైన ఉందని ఆయన తెలిపారు.కార్మికుడికి ఏ సమస్య వచ్చినా ఏఐటియుసి సంఘం దగ్గరికి రావాలని అలాంటి బలమైన పోరాటాలు నిర్వహించినప్పుడే సంఘం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారురాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ జిల్లాలో గత పది సంవత్సరాలుగా ఏఐటియుసి అనేక పోరాటాలు నిర్వహించిందని భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహించడానికి అవకాశాలు ఉన్నాయని నాయకత్వం సమరసిల పోరాటాల వైపు నడవాలని ఆయన తెలిపారు.ఈ నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పానుగంటి పర్వతాలు వర్కింగ్ ప్రెసిడెంట్ కె రామస్వామి జిల్లా నాయకులు దత్తు నాయక్ వనంపల్లి జైపాల్ రెడ్డి టి నరసింహారెడ్డి వడ్ల సత్యనారాయణ కే చందు యాదవ్ హరి సింగ్ నాయక్ ఎస్ మల్లేష్ వెంకన్న రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సన్మానమహోత్సవం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపులే పాఠశాల, కళాశాల నుండి బదిలీలు, పదోన్నతి పై వెళుతున్న ఉపాధ్యాయినిఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ ఈ.స్వప్న ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వీడ్కోలు సన్మానం కార్యక్రమమును కళాశాల ఆవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులను సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలుపుతూ వారి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ జీవితంలో బదిలీలు అనేది సర్వసాధారణమని పనిచేసిన పాఠశాలలో విద్యార్థులతో తోటి ఉపాధ్యాయులతో మంచి పేరు తెచ్చుకున్న వారు చిరస్థాయిగా నిలిచిపోతారని,కష్టపడే తత్వం ఉన్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడిని విద్యార్థులు జీవితాంతం మర్చిపోరని తెలిపారు. అనంతరం విధులు నిర్వహిస్తున్న అతిథి ఉపాధ్యాయులు కూడా వారిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడి వారితో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయులతో వారికున్న బంధాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడిపై కరెంటు బిల్లుల మోత.. అమలులో లేని గృహజ్యోతి



ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ జీరో బిల్లు రాని పరిస్థితి
ఉపముఖ్యమంత్రి చెప్పినట్లు బిల్లు కట్టకుండా ఉన్న సామాన్యులు.
ఇప్పుడు వేలకు వేలు బిల్లు బకాయిలు
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో కరెంటు అధికారుల దాడులు.
కనెక్షన్లు కట్ చేస్తున్నటువంటి వైనం
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

ప్రజా పాలన వచ్చింది ప్రజా సమస్యలు తీరుతాయని సామాన్యుడు సంబర పడ్డటువంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ప్రధానమైనది గృహాలకు ఉచిత కరెంటు 200 యూనిట్ల లోపు వాడుకుంటున్నటువంటి గృహాలకు ఉచిత కరెంటు ఇస్తామన్న కాంగ్రెస్ హామీ. అమలులో మాత్రం సామాన్యుడిని ముప్పు తిప్పలు పెట్టినటువంటి పరిస్థితిగా అవుపడుతున్నది. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ జూనియర్ లైన్మెన్లు ఇండ్లలోకి వచ్చి ప్రజా పాలన దరఖాస్తు నెంబర్లు మీటర్ నెంబర్లు రేషన్ కార్డు నెంబర్లు రాసుకొని వెళ్లినప్పటికీ, మున్సిపల్ కార్యాలయంలో మరొకసారి దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ జీరో బిల్లులు రాలేనటువంటి పరిస్థితి ఉన్నది. దీనికి సామాన్యుడు బాధ్యుడా. ఇదే అదునుగా చూసుకొని మంగళవారం నాడు కొత్తపల్లి పరిధిలో లైన్మెన్లు ఇండ్ల చుట్టూ తిరుగుతూ కరెంటు బిల్లులు కట్టాలి లేకపోతే మీ కరెంటు కట్ చేస్తామని కరెంటు కట్ చేసినటువంటి పరిస్థితులు ఉన్నాయని సామాన్యుడు బిల్లులు కట్టలేక లబోదిబోమంటూ మొత్తుకుంటున్నటువంటి పరిస్థితులు ఉన్నవి. ఈ విషయం పైన కొత్త పల్లి.కి సంబంధించి హబీబ్ ఆటో నడుపుతూ బ్రతుకుతున్నటువంటి నిరుపేద వ్యక్తి తనకు వచ్చిన 6000 రూపాయల కరెంటు బిల్లు కట్టలేక ఆటో నడవలేక జీరో బిల్లు రాలేక ముప్పు తిప్పలు పడుతున్నట్లుగా తన ఆవేదనను వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా అధికారులు గానీ స్థానిక నాయకులు గానీ 200 లోపు యూనిట్లు కాలుతున్నటువంటి ఇండ్లకు జీరో బిల్లు వచ్చేటట్లుగా చేయాలని సామాన్యులను ఇబ్బందులు పెట్టొద్దని ప్రజలు కోరుతున్నారు..

# బేటి బచావో- బేటి పడావో కార్యక్రమం పై అవగాహన సదస్సు

హాజరైన జిల్లా మిషన్ కోఆర్డినేటర్ కళ్యాణి
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 09/07



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో మహిళలు పిల్లలు వయోవృద్ధుల జిల్లా సంక్షేమ అధికారి ఆదేశానుసారం ఈరోజు మహిళా సాదరికత కేంద్రం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం 100 రోజుల మిషన్ శక్తి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా మిషన్ కోఆర్డినేటర్ కళ్యాణి హాజరై బేటి బచావో బేటి పడావో అనేది ఆడపిల్లలు మగపిల్లలు ఇద్దరినీ సమానంగా చూడాలని లింగ వివక్ష చూపరాదని భేటీ బచావో బేటి పడావో పథకం పై ఏ సమస్యలున్న సైబర్ క్రైమ్ కు తప్పకుండా ఫోన్ చేయాలని చేయవలసిన ఫోన్ నెంబర్లు 1098,181 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణిచంద,హెల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, పోలీస్ డిపార్ట్మెంట్ మరియు పంచాయతీ కార్యదర్శులు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ప్రజా గొంతుక //మునుగోడు //మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మునుగోడు ఎమ్మెల్యే కోమటరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మర్రిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్ మరియు స్థానిక నాయకులు మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని లేంకలపల్లి గ్రామానికి చెందిన కారింగు నర్సింహ కు రూ. పదిహేను వేల రూపాయలు, మానిపాటి అనూష కు రూ. 21,000 రూపాయలు, సరంపేట గ్రామానికి చెందిన మాడుగుల బిక్షమయ్య కు రూ. 21 వేల రూపాయలు, వట్టిపల్లి గ్రామానికి చెందిన పందుల లక్ష్మమ్మ కు 37 వేల రూపాయలు, కమ్మగూడ కు చెందిన ఏర్పుడి దీలిప్ కు 43500/-, ఇందుర్తి కి చెందిన సైదులు కు 27 వేలు, కొట్టాల గ్రామానికి చెందిన మేతరి గాలయ్య కు 54 వేల రూపాయలు మరియు గంట సునీత కు 15000/- రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య, నడికొండ లింగారెడ్డి, చాపల రవి,మార్నెని ఉర్దయ్య, మారనేని ప్రశాంత్, మార్నెని మిల్కీ, గంట యాదయ్య, గంట మల్లేష్, జంగిలి రవి, పాదం రవి, పోకల నర్సింహా, వెన్నెమాళ్ళ నర్సింహ, సిర్రపు వెంకటరెడ్డి,ఎడ్ల మల్లేష్, చారిడు లింగయ్య, సలోజు బిక్షమాచారి, కళ్ళు రాంరెడ్డి,నీల మహేష్, మాదగోని మహేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. సీఎం ఆర్ ఎఫ్ ద్వారా నిధుల మంజూరుకు కృషి చేసిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి లబ్దిదారులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# వర్షాలు పడాలని బతుకమ్మ ఆడిన తుక్కాపూర్ మహిళలు



ప్రజా గొంతుక న్యూస్/ యాదాద్రి

ఆత్మకూరు మండల పరిధిలో తుక్కాపురం గ్రామంలో, వర్షాలు పడటం లేదని పెట్టిన విత్తనాలు మొలకత్తడం లేదు వేసిన వరి నాట్లు పొలాలు నీళ్లు లేక బీట్లు పడుతున్నాయి అని గ్రామ పంచాయతీ పరిధి లో ఉన్న ఎల్లమ్మ గుడి దగ్గర మహిళలు బతుకమ్మ ఆట ఆడి పాటలు పాడి వర్షాలుబాగా పడాలని వాన దేవుని ప్రజలందరూ ప్రార్థించారు .

# గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం సమావేశం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

తెలంగాణ గొర్ల మేకల పెంపకం సంఘం చౌటుప్పల మండల కమిటీ సమావేశం ఈరోజు చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో కొండే శ్రీశైలం అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఏడు నెలలు కావొస్తుంది గొర్రెల పంపిణీ పథకంలో అవినీతి జరిగిందని సాకుతో ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకం నిలిపివేసే ప్రయత్నం జరుగుతుందని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా గొర్రెల దొంగతనాలు పెరిగాయని కుక్కల దాడిలో జీవాలు చనిపోయి పెంపకం దారులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు తక్షణం ప్రభుత్వం గొర్ల పెంపకం దారులను ఆదుకోవాలని అన్నారు. ఉచితంగా గొర్రెల బీమా పథకం గతంలో దరఖాస్తు చేసుకున్నటువంటి వాళ్ళందరికీ ఉచితంగొర్రెల పథకం కోసం దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించాలని పశు వైద్య హాస్పిటల్ లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఇల్లు లేనటువంటి వారికి ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు పై సమస్యల విషయంలో ఆగస్టు 8 తారీఖు నాడు చౌటుప్పల రెవిన్యూ డివిజన్ పరిధిలో సదస్సు నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు భీమన గోని బాలరాజు గడగోటి జంగయ్య గుణమోని ఐలయ్య ఏనుగుల యాదయ్య అరిగేబీరప్ప కడగంచి చలమంద రాజు మల్లయ్య నరసింహ రాములు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు వాస్తు దోషమట..!



ముందు గుమ్మటాన్ని తొలగించే పనుల్లో ఆర్ అండ్ బి అధికారులు..
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

శాసనసభ ఎన్నికలు జరిగి ఆరు నెలలు దాటిన ఎన్నికైన ప్రజాప్రతినిధి నేటికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అడుగుపెట్టలేకపోయారు. ఎలాగైనా దానిలో అడుగు పెట్టాలనే ఉద్దేశంతో వాస్తు పండితులను ఆశ్రయించారు. క్యాంపు కార్యాలయానికి వాస్తు దోషం ఉందని వాస్తు పండితులు తెలపడంతో దానికి మెరుగులు దిద్దే పనిలో అధికారులు బిజీ అయ్యారు. ఎంతో ప్రజాధనాన్ని వెచ్చించి నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వాస్తు పేరుతో గత ఎమ్మెల్యే కాంపౌండ్ వాల్ ను ధ్వంసం చేసి వేరే చోట నిర్మించిన విషయం తెలిసిందే.! మళ్లీ ఆ తర్వాత ఎన్నికైన శాసనసభ్యుడు గతంలో వాస్తు దోషము ఉండడం వల్లే తిరిగి ఎమ్మెల్యేగా గెలవలేదని తాను అందులోకి వెళితే తనకు కూడా దోషం పట్టుకుంటుందని గట్టిగా నమ్మాడు. ఇంకేముంది వాస్తు పండితుల సూచనల మేరకు ప్రధాన ద్వారంకు ఎదురుగా ఉండే గుమ్మటాన్ని తొలగించే పనిని అధికారులకు అప్పగించారు. ఆర్ అండ్ బి అధికారులకు పురమాయించగా నిధులు లేకపోవడంతో రెవెన్యూ అధికారులకు తిరిగి పనిని బదిలీ చేశారు, వారు సిబ్బందిని ఏర్పాటు చేసి గుమ్మటాన్ని రెండు పిల్లర్లను తొలగించే పనిలో బిజీ అయ్యారు. ఈ విషయం రోడ్డు గుండా అటు ఇటు వెళ్లే వారికి కంటపడడంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వాస్తు ప్రకారం లేదంటూ ధ్వంసం చేస్తున్నారని ముమ్మర ప్రచారంకు తెర లేపారు. అయితే ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ భవనాన్ని ఎవరు ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన దానిలో ఉండాల్సింది పోయి వారి సొంత భవనం వలే మార్పులు చేర్పులు చేసుకోవడం, తిరిగి ప్రజాధనాన్ని వృధా చేస్తుండడంతో ప్రజలు దానిని గమనిస్తూ ఆశ్చర్యానికి గురవుతున్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడాల్సిన ప్రజా ప్రతినిధులు, అధికారులే యదేచ్ఛగా మూఢనమ్మకాల, వాస్తు పేరుతో శాశ్వత పక్కా భవనాలను ధ్వంసం చేస్తూ మళ్ళీ నిర్మిస్తూ డబ్బులు వృధా చేయడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# కేంద్ర మంత్రిని కలిసిన గూడూరు శ్రీనివాస్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

బీజేపీ జమ్మికుంట మండల మాజీ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావుతో కలిసి కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ పార్టీ పటిష్టత కోసం కష్టపడి పని చేయాలని రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి దే అధికారం అని,దానికి అనుగుణంగా ఇప్పటినుండే కష్టపడాలని సూచించారని గూడూరు శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# బేటి బచావో- బేటి పడావో కార్యక్రమం పై అవగాహన సదస్సు



హాజరైన జిల్లా మిషన్ కోఆర్డినేటర్ కళ్యాణి
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 09/07

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో మహిళలు పిల్లలు వయోవృద్ధుల జిల్లా సంక్షేమ అధికారి ఆదేశానుసారం ఈరోజు మహిళా సాదరికత కేంద్రం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం 100 రోజుల మిషన్ శక్తి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా మిషన్ కోఆర్డినేటర్ కళ్యాణి హాజరై బేటి బచావో బేటి పడావో అనేది ఆడపిల్లలు మగపిల్లలు ఇద్దరినీ సమానంగా చూడాలని లింగ వివక్ష చూపరాదని భేటీ బచావో బేటి పడావో పథకం పై ఏ సమస్యలున్న సైబర్ క్రైమ్ కు తప్పకుండా ఫోన్ చేయాలని చేయవలసిన ఫోన్ నెంబర్లు 1098,181 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణిచంద,హెల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, పోలీస్ డిపార్ట్మెంట్ మరియు పంచాయతీ కార్యదర్శులు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# రైతుల సమస్యలపై తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత




తక్షణమే రెండు లక్షలు రుణమాఫీ చేయాలి, రైతుబంధు విడుదల చేయాలి
బిజేపి కిసాన్ మోర్చా మండల ఇన్చార్జ్ కానుగుల నాగరాజు
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 09/07

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో మండల భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కానుగుల నాగరాజు ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా మండల ఇన్చార్జి పోడాల మధుకర్ హాజరై రైతు సమస్యలపై మండల తహసీల్దార్ సుభాషినికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఆగస్టులోగా 2 లక్షల రైతు రుణమాఫీ ఎలాంటి ఆంక్షలు లేకుండా చేయాలి. అదేవిధంగా రైతు భరోసా కింద ఎకరాకు 15000 తక్షణమే విడుదల చేయాలి మరియు కౌలు రైతులకు పదిహేను వేల ఆర్థిక సహాయాన్ని అందించాలి తెలంగాణలో కూడా ప్రధానమంత్రి పంటల భీమా యోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కిషన్ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ సీనియర్ నాయకుడు దేవరాజ్ ,భూత్ అధ్యక్షులు నవీన్ ,చంద్రమౌళి, రాజశేఖర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు

## మెరుగైన సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకం



యువత రాజకీయాలపై ద్రుష్టి సారించాలి
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని
కూనంనేని సమక్షంలో 50మంది యువకులు, 40 కుటుంబాలు సిపిఐలో చేరిక

ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) జూలై 9/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మెరుగైన సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని, ఆ పాత్రను యువకులు సమర్ధవంతంగా నిర్వహించినప్పుడే దేశం అభివృద్ధి సాదిస్తుందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని ఐదో వార్డు, ప్యూన్ బస్తీకి చెందిన పవన్, రత్నాకర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో 50 మంది యువకులు, అదేవిధంగా బాబు క్యాంపుకు చెందిన క్రాంతి కుమార్, అరుణ, సత్యం, ఇమ్రాన్, నాగిని రమేష్,వికాస్, శేఖర్ నేతృత్వంలో 40 కుటుంబాలు కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకటేశ్వర్లు సమక్షంలో సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాల్లో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందంబంగా కూనంనేని మాట్లాడుతూ యువత అసాంఘిక శక్తులవైపు ఆకర్శితులైతే దేశానికి ప్రమాదం ఏర్పడుతుందని, ఇలాంటి శక్తులపట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. సిపిఐ అనుబంధ యువజన సంఘం, అనుబంధ ప్రజా సంఘాల్లో భాద్యత తీసుకొని ప్రజలకు సేవలందించడం ద్వారా, ప్రజా సమస్యలపై స్పందించి ఉద్యమాలు నిర్వహించడం ద్వారా పార్టీని మరింత విస్తరించాలని సూచించారు. కార్యక్రమంలో సిపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, చుంచుపల్లి సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, మాజీ ఉప సర్పంచులు పొలమూరి శ్రీను, యంద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూరం గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలన



ప్రజా గొంతుక న్యూస్/యాదాద్రి

ఆత్మకూరు(ఎం)మండలం పరిది లో తిమ్మాపూరం గ్రామంలో మంగళవారం రోజు ఎంపీడీఓ ఎండీ నిరంజన్ వలీ ఎంపీఓ జులూరు పద్మావతి శానిటేషన్ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఉపాధి హామీ పనులను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమం వరకు గుంతలు తీసి మొక్కలు నాటటానికి సిద్ధం చేయాలని అన్నారు. గుంతలను ఉపాధి హామీ పథకంలో నిర్ధేశించిన కోలతల ప్రకారం తీసి 300 రూపాయల వేతనం తీసుకోవాలని కూలీలకు సూచించారు. వీరివెంటా పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉపాధి హామీ ఏఫ్ఏ రవిందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, కూలీలు ఉన్నారు.

## ఏబీవీపీ 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని అరవిందో కళాశాలలో ఏబీవీపీ 76వ ఆవిర్భావ దినోత్సవం పట్టణ కార్యదర్శి దుసారి శివ సాయి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించటం జరిగినది ఈ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి టౌన్ కార్యదర్శి దుసారి శివసాయి జెండా ఎగరవేశారు. జాతీయ భావాలతో కలిగిన విద్యార్థి పరిషత్ లో పని చేస్తున్నందుకు గర్వంగా ఉంది. విద్యార్దుల సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడు ముందు ఉంటుందిఅలాగే చౌటుప్పల్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో కొండ శివసాయి భూషిరెడ్డి మధు పెండం సంతోష్ గట్టు పవన్ కొయ్యడ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## "దాబా" పై, టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు దాడి



అక్రమ వ్యాపారాలపై పటిష్టమైన నిఘా..
కోహెడ జులై.09 (ప్రజా గొంతుక):-

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న.. వ్యక్తిని, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు కోహెడ మండలంలో మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారి కథనం మేరకు, బస్వాపూర్ గ్రామానికి చెందిన తాటిపాముల శ్రీనివాస్ (47), తన యొక్క ధాబాలో మద్యం విక్రయిస్తూ.., మద్యం సేవించడానికి సహకరిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు... టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, కోహెడ పోలీసులు దాబాలో రైడ్ చేశారు. బీర్లు, విస్కీ బాటిల్ లు, లిక్కర్ బాటిల్లు మొత్తం 59 లీటర్ల మధ్యన్ని స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ దందాలు చేస్తే, చట్టపరమైన కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం, జిల్లాలో.. అక్రమ వ్యాపారాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు, ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు తెలిపారు.

## ఉపాధ్యాయ పోస్టులు పెంచి డిఎస్సి పరీక్షలు నిర్వహించాలి



/గ్రూప్ 2 పరీక్షలకు గడువు పొడిగించాలని చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి కి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మెమొరడం అందించడం జరిగింది
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధు కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించేందుకు ఉపాధ్యాయ పోస్టులను పెంచి డీఎస్సీ పరీక్ష నిర్వహించాలని, వెనువెంటనే గ్రూప్ 2 పరీక్షలు కూడా నిర్వహించకుండా లక్షల రూపాయలకు కోచింగ్ సెంటర్లో ఖర్చుపెట్టి సంవత్సరాల తరబడి పరీక్షల సిద్ధమవుతున్న వేళ నిరుద్యోగులను అయోమయం గురి చేస్తున్నారని అన్నారు. డీఎస్సీ, గ్రూప్ 2 మధ్యలో పరీక్షలకు సమయం ఇవ్వకుండా పరీక్షలు నిర్వహించడం టిఎస్పిఎస్సి నిర్ణయం వలన మానసిక ఒత్తిడికి లోనవుతారని అన్నారు.పరీక్షలకు సమయుత్తమయే సమయం కేటాయించాలని డివైఎఫ్ఐ గా రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు స్పందించని యెడల టి ఎస్పిఎస్సి ముట్టడిస్తామని హెచ్చరించారు. వినతి పత్రం అందించిన వారిలో డివైఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు సుక్క శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా.. "సిద్ధప్ప వరకవి" జయంతి వేడుక



కోహెడ జులై.09 (ప్రజా గొంతుక):-

"సిద్ధప్ప వరకవి" 121వ జయంతి వేడుకలను, కోహెడ మండలం గుండారెడ్డిపల్లి గ్రామంలో.. ఆయన ఆశ్రమంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, శిష్యులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సిద్ధప్ప రాసిన గ్రంథాల్లోని పద్యాలు పాటలు చదువుతూ.. భజనలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కుమారుడు మాణిక్యలింగం, కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, శిష్యులు తదితరులున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం 81 జీవోను వెంటనే అమలు చేయాలి

61 ఏండ్లు పైబడిన వీఆర్ఏల వారసులకు కు న్యాయం చేయాలి
కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలి
ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం



రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఎలకు ఇచ్చిన మాట ప్రకారం జీవో 81ని వెంటనే అమలు చేయాలని ఖమ్మం జిల్లా వీఆర్ఎల సంఘం జిల్లా నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం కలెక్టరేట్ కి వెళ్లిన వీఆర్ఎలు జిల్లా కలెక్టర్ ముజమాల్ ఖాన్ కు వినతిపత్రాన్ని అందజేశారు. తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.ఈ సందర్భంగా వీఆర్ఏ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ వీఆర్ లను జీవోలో రెండు రకాల అంశాలుగా పొందుపరిచారని రాష్ట్ర వ్యాప్తంగా వున్న వీఆర్ఏలు 20555 మందిని రెండు అంశాలుగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. 61సం రాలు లోపు వీఆర్ ఏలు 61సంరాలు నిండిన వీఆర్ఎలు గా గుర్తించిందని 61సం రాలు లోపు వున్న 1658 మందిని రెగ్యులర్ చేసిందని ఇంకా మిగిలిన 3797 మంది వీఆర్ఎల వారసులకు కారుణ్య నియామకాలు ఉత్తర్వులు ఇవ్వాలేదన్నారు. ఇదే సమస్యలపై మంత్రులు అధికారుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోకపోవడంతో మానసిక ఆందోళనకు గురవుతున్నామని గత ప్రభుత్వం విఆర్ఎలను రెగ్యులర్ చేస్తూ కారుణ్య నియామకలకు అనుమతి ఇస్తూ జీవో 81, 85 జీవో జారీ చేసిందని జీవో ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసులకు కారుణ్య నియామకాలు చెప్పట్టేందుకు అవకాశం లభించిందని 81 జీవో అనుసరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఎల వారసుల వివరాలు సిసిఎల్ ఏ ఆదేశాల మేరకు తాహసీల్దార్ కార్యాలయాల నుండి కలెక్టరేట్లు డేటా సేకరించడం జరిగిందని వారసుల వివరాలలో భాగంగా జీవో ప్రకారం విద్యార్హతలు సర్టిఫికెట్లు ఫ్యామిలీ మెంబర్స్ నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ అఫిడివిట్ కుల ధ్రువీకరణ నివాస దృవీకరణ పత్రాలు ప్రభుత్వానికి సమర్పించి 11 నెలలు గడిచినా వీఆర్ఏ వారసులకు నియామక ఉత్తర్వులు జారీ చేయలేదన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు సంఘ నాయకులు చిర్రా నాగేశ్వరావు పెంటు సాహెబ్ యాకోబు మీరా ఇబ్రహీం జానీ మోహినుద్దీన్ మీరా రాము వీరయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతిని పూజించే సీత్ల పండుగ దేశమంతటా ఒకే రోజు వేడుకలు బంజారా సంస్కృతి ,



ప్రజా గొంతుక జూన్ 9 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

సంప్రదాయం ఉట్టిపడేలా సంబురాలు చట్టం కొండమల్లేపల్లి ప్రకృతిని ఆరాదిస్తు తమ పాడి పంటలు బాగుండాలి అంటూ ప్రకృతిలో ఉన్న ఏడుగురు దేవతలు హిగ్లాజ , సీతా , మేరమ , తుళజ , కంకెళ్ళి , ద్వళంగర్ , మంత్రల్ , దేవతలతో పాటు ఈ దేవతల తమ్ముడు అయిన లూక్లియా దేవుని ప్రతిష్టించి . ఆషాడ మాసంలో మంగళవారం రోజున సీత పండుగను ఘనంగా జరుపుకుంటారు . వర్షాకాలంలో పశువులు వ్యాధులబారిన పడి మృత్యువాత పడుతుంటాయి . అలా విలువైన పశుసంపద అంతరించిపోకుండా ఉండేందుకు గిరిజనులు ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది . గిరిజనుల ఆరాధ్య గురువు సేవాలాల్ మహరాజ్ హయాంలో సాథీ భవాని ఏడుగురు మాతలు పేరిట తండా చివరలో అడవికి సమీపంలో అమ్మవార్లను నెలకొల్పి కొలవడం ప్రారంభించారు . గ్రామ దేవతలైన పోచమ్మ , మైసమ్మ తదితరులకు పూజలు చేస్తున్నట్లే , గిరిజనులు ఏడుగురు అమ్మవార్లను పూజిస్తుంటారు . ఏడుగురు అక్కాచెల్లెల్లు , ఏడుగురు అమ్మవార్లలో చిన్నదైన సీత దేవి పేరిట సీత పండుగను జరుపుకొంటారు . ఆషాఢ మాసంలో అమ్మవారికి ప్రీతిపాత్రమైన మంగళవారం రోజు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటే తమ పశు సంపదకు ఎలాంటి హాని జరగదని గిరిజనుల నమ్మకం . అందుకే , ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు . ప్రత్యేక నైవేద్యాలు , పూజలు సీత పండుగ కొరకు తండా చివరలో ఏర్పాటు చేసిన అమ్మ వార్ల గద్దెలను జాజు , తో పాటు ప్రకృతి లో లభించే రకరకాల పుష్పాలు , ఆకులతో అందంగా అలంకరిస్తారు . పెళ్లి కాని యువతులు తండాలోని తమ ఇళ్ల నుంచి ప్రత్యేకంగా తయారు చేసి తీసుకొచ్చిన గుడాలు , ( గుగ్గిలాలు ) బెల్లంతో చేసిన అన్నం తో పాటు ధూపా దీపాలు లను నైవేద్యాలతో పాటు ఉల్లిగడ్డలు , ఇతర పూజా సామాగ్రిని అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పిస్తారు . మేతకు వెళ్లిన ఆవులు సాయంత్రం ఇంటికి వచ్చే వరకు పూజారులు ఉపవాసంతో ఉంటారు . ఆవులు తిరిగి వచ్చిన అనంతరం పూజలు ప్రారంభిస్తారు . పూజల అనంతరం గిరిజనులు అమ్మ వార్లకు మేకలను , కోళ్లను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకుంటారు . బలి ఇచ్చేటప్పుడు వచ్చే రక్తం , పేగులు , ఉడకబెట్టిన గుడాలు కలిపి ప్రత్యేక పదార్థం చేస్తారు . పూజల అనంతరం ఈ పదార్థాన్ని దేవతల గద్దెల సమీపంలో నిలిపి ఉంచి దేవతల తమ్ముడు అయిన లూకియా దేవుని ఏడుగురు దేవతలకు ఎదురుగా ప్రతిష్టించి ఈ దేవతల దగ్గర నుండి లూక్లియా దేవునికి బలిచ్చిన జంతువు . పేగును కట్టి ఆ పేగు పై నుండి పశువులను దాటవేస్తారు అలా పండుగను దాటుడు పండుగగా గుర్తించారు అక్కడ చేసిన నైవేద్యాలను పశువులపై చల్లుతారు . ఇలా చేయడం వల్ల అమ్మవార్ల చూపు వాటిపై పడి , అవి బాగుంటాయని చెబుతారు . ఆషాఢ మాసంలో ఒక్కో మంగళవారం , ఒక్కో తండాలో సీత్ల పండుగ చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది . సీతా పండుగ తర్వాత మరుసటి రోజు నుండి తేజ్ పండుగను నిర్వహిస్తారు . సీత్ల పండుగ చరిత్ర శ్రీరాముడు సీతాదేవి లక్ష్మణులతో కలిసి వనవాసం చేస్తున్న తరుణంలో అడవిలో సంచరిస్తున్న క్రమంలో అడవిలో జీవిస్తున్న బంజారాలకు సీతాదేవి ఎదురవుతుంది . సీతాదేవి గురించి తెలుసుకున్న బంజారా గిరిజనులు ఆమెను ఆప్యాయతగ ఆదరించి స్వాగతించి ఆరాధిస్తారు . తమ ముందు ప్రత్యక్షమైన సీతాదేవితో తమ తండాలలో ఉన్న పాడి పశువులకు తీవ్రమైన రోగాలు ప్రబలి అనారోగ్యంతో చనిపోతున్నాయని తమ తండాలో చిన్న పిల్లలకు రోగాలు వస్తున్నాయని మొరపెట్టుకొని ప్రార్థిస్తారు . తమ పాడి పంటలు సరిగా పండడం లేదంటూ సీతాదేవి ముందు తమ బాధను తెలియచేస్తారు . తమ బాధలను అర్థం చేసుకున్న సీతాదేవి ( సీతమాత ) ప్రతి జీవికి నీడనిస్తూ కాపాడుకుంటున్న ఈ పకృతిని ఆరాధించండి అని , ఈ పకృతిలో కొలువై ఉన్న ఏడుగురు దేవతలను ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తే తమ కష్టానష్టాలు తీరి పాడి పంటలు పశువులు అన్ని బాగుంటాయని సీతాదేవి అంటుంది . అప్పటినుండి ప్రకృతిలో కొలువైన ఆరుగురు దేవతలతో పాటు ఏడవ దేవత సీతాభవానీ ( సీతాదేవి ) ని భక్తిశ్రద్ధలతో కొలుస్తారు . సీతాదేవిచ్చిన వరంతో పాటు నేటికీ బంజారా గిరిజనులు ఈ సీతా పండుగను ఘనంగా నిర్వహిస్తారు . బంజారాలు సంస్కృతి సంప్రదాయా లను మరిచిపోయారు : ప్రపంచం మొత్తంలో నివసిస్తున్న బంజారాల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా ప్రకృతి సంపద యొక్క పరిరక్షకులుగా జరుపుకునే పండుగ సీత్ల భవాని . ఈ పండుగ బంజారాల ఔన్నత్యాన్ని చాటుతుంది . కొండ మల్లేపల్లి కేశతండ యం కే ఆర్ న్యూస్ సోషల్ మీడియా దీనిని ఆషాఢ మాసంలో ఒక మంగళవారం జరుపుతారు . ఇది ప్రతీ సంవత్సర మంగళవారం నాడే జరపడం ఆనవాయితీ . ఇది లంబాడీల పండుగలలో మొదటిది అని తెలిపారు . కాలక్రమేణ బంజారా సంస్కృతిలో మార్పు వచ్చిందని సంస్కృతి సంప్రదాయాలను పాటించకుండా ఇతర దేవతలను పూజిస్తూ ఇతర మతాల ఆచారాలను ఆరాధిస్తూ ఈ సీత్ల పండుగను ఇప్పుడు . ఘనంగా జరుపుకోలేకపోతున్నారని అన్నారు . బంజారాల యొక్క వేషధారణ భాషలలో మార్పు వచ్చిందని తమ ఇలవేల్పులైన దేవతలను వదిలిపెట్టి ఇతర దేవుళ్ళను పూజిస్తున్నారు అని అన్నారు . బంజారా గిరిజనుల దైవమైన సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో ప్రతి బంజారా పౌరుడు నడవాలని వారు చూపిన మార్గంలో ప్రయాణించాలి అని . ఈ సీత పండుగను ప్రతి గ్రామంలో ప్రతి తండాలో అంగరంగ వేడుకలను వైభవంగా జరుపుకొని తీజ్ ఘనంగా నిర్వహించాలని కోరారు . బంజారా గిరిజనుల పండుగలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పండుగలుగా గుర్తించి ఈ పండుగ రోజున సెలవు దినంగా ప్రకటించాలని అన్నారు .



మీ మోహన్ నాయక్
కేస్య తండా కాబోయే సర్పంచ్

## విశ్వకర్మ యోజన పథకం ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ల జారీ



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

మెట్ పల్లి పట్టణం కోదండ రామాలయం ప్రాంగణంలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఐక్యూ మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ (యాసిన్ )ఆధ్వర్యంలో 750 మందికి సర్టిఫికెట్లు అందజేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జువ్వాడి కృష్ణారావు, మెట్పల్లి బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ జర్నలిస్టులు కతిరాజ్ శంకర్, వనతడుపుల నాగరాజు, చింతోజి రాధాకృష్ణ, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఉదయం జమ్మికుంట పోలీస్ సిబ్బంది తనిఖీలు చేపట్టి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను అలాగే మైనర్లు నడిపిన వాహనాల తోపాటు ట్రిపుల్ రైడ్ చేసిన వాహన దారులను గుర్తించి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. 53 ద్విచక్ర వాహనాల ను పోలీసులు తనిఖీల్లో పట్టుకొని స్టేషన్ కు తరలించగా హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి వాహనదారుల తో మాట్లాడుతూ ప్రతి వాహనానికి తప్పకుండా నెంబర్ ప్లేట్ కనబడే విధంగా ఉండాలని నెంబర్ ప్లేట్ల పైన అనవసరమైన రాతలు రాయకూడదని వాహనదారులకు సూచించారు. దానితోపాటు మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానిపై కేసులు నమోదు చేయబడతాయని అంతేకాకుండా భారీగా జరిమానా విధించబడల్చి వస్తుందని తెలిపారు. ఒక్కొక్క ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణం చేస్తున్నారని ఇది చట్ట వ్యతిరేకమని ఇకపై ఎవరైనా వాహనానికి సంబంధించిన పేపర్లు లేకుండా నెంబర్ ప్లేట్లు లేకుండా ట్రిపుల్ రైడ్ చేసిన మైనర్లకు వాహనాలు ఇచ్చిన చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని ఏసిపి తెలిపారు. అంతేకాకుండా వాహనదారులకు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు ఏ విషయంలోనైనా పోలీసులు మీకు సహకరిస్తారని పోలీసులకు మీరు కూడా సహకరించాలని చట్టబద్ధంగా ఏ పనైనా పోలీసులు చేస్తారని చట్ట వ్యతిరేక పనులు చేస్తే మాత్రం కఠినంగా శిక్షించాల్సి వస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ వరగంటి రవి ఎస్ఐ రాజేష్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శ్రీ చైతన్య భారతి హై స్కూల్ లో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ఉపాధ్యాయులు



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

జగిత్యాల డి.ఈ.ఓ ఆదేశాల మేరకు కోరుట్ల మండలం పైడి మడుగు గ్రామంలోని శ్రీ చైతన్య భారతి హై స్కూల్ లో వన మహోత్సవం కార్యక్రమంలో మంగళవారం రోజున పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



అఖిల భారత విద్యార్థి పరిషత్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో జులై 09 ఏబీవీపీ జాతీయ విద్యార్థి దినోత్సవ సందర్భంగా కోరుట్లలోని పాత మున్సిపల్ ముందు ఉన్న ఏబీవీపీ జెండా వద్ద ఏబీవీపీ జెండా ఎగుర వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నగర కార్యదర్శి మడవేణి సునీల్ మాట్లాడుతూ"కేవలం 5 మందితో మొదలై జాతీయవాద భావాలతో విద్యార్థుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తూ ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఆవిర్భవించిన “అఖిల భారతీయ విద్యార్థి పరిషత్” 76వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. జ్ఞానం!శీలం!!ఏకత!!!...పరిషత్ ప్రత్యేక..అంటూ క్షణం క్షణం మా కణం కణం... భారతమాతకే సమర్పణం... జనంలోని జ్యోతులం....జాతికొరకు వెలుగుదాం... అంటూ దేశంలో విద్యార్థి సమస్యలే కాకుండా, విపత్తులు సంబవించినప్పుడు కూడా ముందుంటూ దేశ పునరనిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ఏకైక విద్యార్థి సంస్థ “అఖిల భారతీయ విద్యార్థి పరిషత్”అని, జాతీయ జెండా కొసం దేశం కొసం ప్రాణ త్యాగాలు చేసిన రామన్న గోపన్న జితేందర్ రెడ్డి, మధుసూదన్ గౌడ్ లాంటి వారి ఆశయాలకు అనుగుణంగా పని చేయాలనీ అన్నారు.అలాగే విద్యార్థి పరిషత్ ఆవిర్భావం రోజునే జాతీయ విద్యార్థి దినోత్సవం గా జరుపుకుంటాం. పూర్వ, ప్రస్తుత విద్యార్థి పరిషత్ సభ్యులకు జాతీయవాద విద్యార్థి కుటుంబసభ్యులకు 76వ “అఖిల భారతీయ విద్యార్థి పరిషత్” ఆవిర్భావ దినోత్సవం మరియు “జాతీయ విద్యార్థి దినోత్సవ” శుభాకాంక్షలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఎస్ విభాగ్ కన్వీనర్ పవన్ , సంజీవ్ , మహదేవ్ , వికాస్, మణిదీప్, మనీష్, పవన్, దక్షిణామూర్తి , తిలక్ , నితీష్ కుమార్, రాకేష్, పూర్వ కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల మండలం నాగుల పేట గ్రామానికి చెందిన కేతిరెడ్డి మోహన్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మరణించగా మంగళవారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు గ్రామంలోని మోహన్ రెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సమయంలో ధైర్యంగా ఉండాల్సిందిగా కుటుంబ సభ్యులను కోరారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి మెట్పల్లి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం నర్సారెడ్డి జనిల్ గంగా నరసయ్య శేఖర్ రెడ్డి స్వామి వెంకటి సైదు గంగాధర్ తదితరులు ఉన్నారు

## సుల్తానాబాద్ కోర్టు ఏజిపి గా ఆవుల లక్ష్మి రాజం

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా సుల్తానాబాద్ కు చెందిన సీనియర్ న్యాయవాది ఆవుల లక్ష్మిరాజంను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, బార్ అసోసియేషన్ న్యాయవాదులకు ఆవుల లక్ష్మీరాజం కృతజ్ఞతలు తెలిపారు. ఆవుల లక్ష్మీరాజం నియామకం పట్ల సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ కార్యవర్గం హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటిన పిల్లలు

ప్రజా గొంతుక న్యూస్/కాల్వశ్రీరాంపూర్



కాల్వ శ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లిలోని ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పిల్లలు మంగళవారం పాఠశాలలో మొక్కలు నాటారు. ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య స్థానిక నర్సరీ నుంచి అయిదారు రకాల మొక్కలను తెప్పించడంతో పిల్లలు వాటిని పాఠశాల ఆవరణలో నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ చెట్ల వల్ల మనకు చాలా ఉపయోగాలున్నాయని, చెట్లు ప్రాణవాయువునిచ్చి, మనకు హానిచేసే కార్బన్ డయాక్సైడ్ ను పీల్చుకుంటాయన్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ స్కూల్లోనే కాకుండా తమ ఇంటి పరిసర ప్రాంతాల్లోని ఖాళీస్థలాల్లో కనీసం 50 నుంచి 100 చెట్లు నాటి, వాటిని సంరక్షించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్, అటెండర్ లింగయ్య, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



యాదాద్రి భువనగిరి జూలై 9 ప్రజా గొంతుక ప్రతినిధి

పాము కాటుకు గురై వ్యక్తి మృతి చెందిన ఘటన వలిగొండ మండలంలోని నాతాళ్లగూడెం గ్రామంలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం వలిగొండ మండలంలోని నాతల్లగూడెం గ్రామానికి చెందిన ఉదగిరి ఎల్లయ్య(60) తన తమ్ముని తో కలిసి 8వ తేదీ సోమవారం రోజున మధ్యాహ్నం పొలంలో గడ్డి కోయడానికి వెళ్లారు. ప్రమాదవశాత్తు పాము కాటు వేయడంతో 108కు సమాచారం అందించి భువనగిరి ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు మెరుగైన చికిత్స నిమిత్తం సికింద్రాబాద్లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు 9వ తేదీ మంగళవారం రోజున చికిత్స పొందుతూ మృతి చెందాడు ఫిర్యాదుదారుడు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని వలిగొండ ఎస్సై డి మహేందర్ తెలిపారు

## ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన మహోత్సవం




వలిగొండ జూలై 9 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీలు,పదోన్నతి పై వెళుతున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వీడ్కోలు సన్మానం కార్యక్రమమును పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి ఉపాధ్యాయులను సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలుపుతూ వారి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ జీవితంలో బదిలీలు అనేది సర్వసాధారణమని పనిచేసిన పాఠశాలలో విద్యార్థులతో తోటి ఉపాధ్యాయులతో మంచి పేరు తెచ్చుకున్న వారు చిరస్థాయిగా నిలిచిపోతారని,కష్టపడే తత్వం ఉన్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడిని విద్యార్థులు జీవితాంతం మర్చిపోరని తెలిపారు. అనంతరం విధులు నిర్వహిస్తున్న అతిథి ఉపాధ్యాయులు కూడా వారిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడి వారితో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయులతో వారికున్న బంధాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో పులిగిల్ల గ్రామ ప్రత్యేక పరిపాలన అధికారి సంధ్య మాజీ ఎంపిటిసి బండారు ఎల్లయ్య, గ్రామ తాజా మాజీ సర్పంచ్ జక్కా వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి రైతు హక్కుల సాధన సమితి మండల విభాగం జిల్లా అధ్యక్షురాలు కంది చంద్రకళా రెడ్డి, పైళ్ళ మల్లారెడ్డి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య

## 87వ జన్మదిన వేడుకలు

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలోనోముల శంకర్
యాదాద్రి భువనగిరి జూలై 9 ప్రజా గొంతుక ప్రతినిధి



పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య 87వ జన్మదిన వేడుకలు రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్ వెల్లంకి గ్రామ గ్రంథాలయంలో వేడుకలు. ఘనంగా జరిగినవి ఈ కార్యక్రమానికి డాక్టర్ నకిరే కంటి అశోక్ అధ్యక్షత వహించారు తెలంగాణలో గొప్ప మహాకవి ఎన్నో అవార్డులు అందుకున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలచే అవార్డులు అందుకొని ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం చేత పద్మశ్రీ అవార్డు అందుకున్నటువంటి డాక్టర్ కురెళ్ళ విఠలాచార్య జన్మదిన వేడుకలు జరిగినవి డాక్టర్ అశోక్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన కలంతో ఉద్యమానికి ఊపిరి పోసిన గొప్ప కవి. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని ఆనాడు దశరథి చెబితే ఉద్యమంలో నా తెలంగాణ కోట్ల రతనాల వీణ అని ఎన్నో సభల్లో ప్రసంగించిన గొప్ప కవి రచయిత అని నాడు వెల్లంకి గ్రామంలో ఉద్యమాన్ని ముందుకు నడపాలని డాక్టర్ అశోక్ ని ఇన్స్పైర్ చేసి కళాకారులను ఏర్పాటు చేసిన గొప్ప కవి అని వెల్లంకి గ్రామాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన గొప్ప ఆదర్శమూర్తి అని తన ఇంటినే గ్రంథాలయంగా మార్చి దేశ ప్రధాని చేత మంకీ బాత్ ప్రోగ్రాం లో మాట్లాడించిన వ్యక్తి ఎంతోమంది ప్రొఫెసర్ లను గ్రామానికి పరిచయం చేసిన వ్యక్తి తన గ్రంథాలయాన్ని మోటివేషన్ గా తీసుకొని ఎన్నో గ్రామాల్లో నేడు గ్రంథాలయాలు ఏర్పాటు చేయించిన గొప్ప వ్యక్తి వెల్లంకి గ్రామాన్ని.ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి అని తెలుపుతూ సాల్వాతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమానికి ఉద్యమకారుల ఫోరం గ్రామ శాఖ అధ్యక్షులు గుని రాజు ఉద్యమ సమయంలో వెల్లంకి గ్రామానికి జేఏసీ కన్వీనర్ గా పని చేసిన. తాటిపాముల స్వామి గౌడ్ కార్యదర్శి సంఘ స్వామి కోశాధికారి జినుక గోవర్ధన్ సహాయ కార్యదర్శి కాకి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే బాలు నాయక్ ను కలిసిన :దేవరకొండ ప్రెస్ క్లబ్ సభ్యులు

ప్రజా గొంతుక జూలై 9 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ దేవరకొండ





మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నూతనంగా ఏర్పడిన దేవరకొండ ప్రెస్ క్లబ్ సభ్యులు ఎమ్మెల్యే బాలు నాయక్ సుమర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే ని శాల్వాతో సత్కరించారు ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు గాదె గిరిధర్ రావు అధ్యక్షులు వైయస్ కరుణాకర్ దేవరకొండ పట్టణంలో ప్రెస్ క్లబ్ భవనం ను ఏర్పాటుకు ఎమ్మెల్యే ను కోరారు అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ తప్పకుండా దేవరకొండ ప్రెస్ క్లబ్ భవనం కు తోడ్పాటునందిస్తానని సానుకూలంగా స్పందించారు అనంతరం ఎమ్మెల్యే అధ్యక్షులను గాదె గిరిధర్ రావు, వైయస్ కరుణాకర్ ను, శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు జూలూరు వెంకటయ్య గౌడ్,, శ్రీపతిరావు, నారాయణ ,మునిని అంజన్ ,రాందాస్ ,విష్ణు ,యాదగిరి, వెంకటయ్య ,చంద్రమౌళి, నరేష్, సిరం దాస్ వెంకటేశ్వర్లు, గోవర్ధన్ ,ప్రవీణ్ ,మహేష్, మల్లేష్ ,బాబా, ఇలియాజ్ ,శంకర్, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఈనెల 13, 14 ,15 ,తేదీలలో నకిరేకల్ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న తరగతులను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మంగళవారం స్థానిక పెద్దవూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు అనంతరం నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్ మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు సమాజం మార్పు కొరకు ఉపయోగపడతాయన్నారు ఎస్ఎఫ్ఐ చదువుతూ పోరాడు చదువుకై పోరాడమని నినాదంతో విద్యారంగ సమస్యల పట్ల సమాజంలో ఉన్న సమస్యల అధ్యయనం చేసుకుంటూ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో రవి శివాని కావ్య రాజేష్ చందు సాయి నాగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రమోషన్ల పేరుతో 60మంది అమాయక నిరుద్యోగులకు టోకరా

చుంచుపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు విలేకరుల సమావేశం...




ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) జులై 9 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రమోషన్ల పేరుతో 60మంది అమాయక నిరుద్యోగులకు వద్ద నుంచి 4,08,00,000 నాలుగు కోట్ల ఎనిమిది లక్షలు టోకరా వేసి వసూలు వేసిన ఘరానా మోసగాళ్లను చుంచుపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు మొత్తం 13 మంది నిందితుల గా గుర్తింపు..ఇప్పటికి 10మందిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. వీరిపై జిల్లాలోని పలు స్టేషన్లలో కేసులు నమోదు. మోసపోయిన వారిలో 32మంది జిల్లాకు చెందిన భాదితులు. నిందితులపై 2018లో 7కేసులు నమోదు నిందితులు దాసు హరికృష్ణ వరంగల్ రిమాండ్ ఖైదీ భార్య ను మీడియా ఎదుట ప్రవేశపెట్టిన ఎస్పీ. రుహత్ బేగ్, ఉపేందర్ నాయుడు, రవిరాజ్ పరారీలో మరో ముగ్గురు నిందితులు.

ఇప్పటి వరకు అరెస్టు చేసిన నిందితుల వద్ద నుండి 1కోటి 47లక్షల 14వేల రూపాయలు, 04 తులాల బంగారం, ఒక రాయల్ ఎన్ ఫీల్డ్ బైక్ స్వాధీనం. భాదితులను చీటింగ్ చేసిన డబ్బులతో కొనుగోలు చేసిన 92.5 తులాల బంగారు ఆభరణాలను బ్యాంకులో తాకట్టు పెట్టిన నిందితులు.

నిరుద్యోగ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఇలాంటి వాళ్ళు ఉద్యోగల పేరుతో మోసం చేస్తున్నారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపిన ఎస్పీ రోహిత్ రాజ్.

## జర్నలిస్టు రమణ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం:



మిక్కిలినేని శ్రీనివాస్ రావు

ప్రజి గొంతుక న్యూస్, సూర్యాపేట: జర్నలిస్టు రమణ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని టి యు డబ్ల్యు జే ఐ జేయు స్టేట్ కౌన్సిల్ సభ్యుడు, ఆంధ్రజ్యోతి జిల్లా స్టాపర్ మిక్కిలినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కేటి అన్నారం గ్రామంలో టి యు డబ్ల్యు జే ఐ జేయు రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చలసాని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 23000 వేలు ఆర్థిక సాయం రమణ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిజం విలువలకు కట్టుబడి ఉన్న రమణ ఎంతోమందికి ఆదర్శం అన్నారు. పేదరికంలో ఉన్న నీతి నిజాయితీలతో కూడిన జీవితాన్ని గడిపారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్అలివేలు భీమ్ రెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ , ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు బత్తుల మల్లికార్జున్ ,ప్రధాన కార్యదర్శి రెబ్బ విజయ్, కార్యదర్శి ఏబీఎన్ మల్లేష్, గుడిపూడి రామకృష్ణ, సుంకరబోయిన వెంకన్న యాదవ్, జానపాటి శంకర్ యాదవ్, ఉయ్యాల నరసయ్య, వేణుమాధవ్, కాటం గౌడ్ తదితరులు ఉన్నారు. రమణ కుటుంబానికిఆత్మకూర్ ఎస్ జర్నలిస్టు లు భూపతి రాములు. 1000-చంద్రశేఖర్. 500-సుందర్ 500-మూల వెంకటగిరి 500- ఆర్థిక సహాయం చేశారు



## ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలి

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// వెంకటాపురం**

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తాసిల్దార్ కార్యాలయం లో సీనియర్ యూ డి సి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తోట సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేసే చర్యగా అభివర్ణించరని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మేనిఫెస్టోలో చేర్చిన విధంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతుల బ్యాంకు రుణాలను మాఫీ చేయాలన్నారు. రూ :2 లక్షల వ్యవసాయ రుణాన్ని ఏకకాలంలో మాఫీ చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమిటీలను వేసి రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని రైతు భరోసా పేరుతో సాగు చేస్తున్న ప్రతి ఎకరానికి రైతు భరోసా 15 వేలు ఆర్థిక తోడ్పాటును అందించాలని కౌలు రైతుకు రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 15 వేలు వ్యవసాయ కూలీలకు 12 వేలు వెంటనే ఇవ్వాలని మరియు తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని కిషన్ మోర్చా మండల అధ్యక్షులు తోట సతీష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వెంకటాపురం మండల తాసిల్దార్ ఆఫీస్ లో సీనియర్ యు డి సి కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అట్లూరి రఘురాం మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్, సీనియర్ నాయకులు సంక హేమ సుందర్,వీరభద్రారం భూత అధ్యక్షుడు రాజు,చక్రపాణి యువ మోర్చా కిషన్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సీత్లా పండుగ

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



అరాధ్య దైవం సీత్లా పండుగను మండలంలోని వివిధ గిరిజన తండాల్లో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గిరిజనులు ఆరాధ్య దైవంగా భావించే సిత్లా అమ్మవార్లకు గిరిజన మహిళలు ప్రత్యేకంగా వండిన పులగం, ఎండు మిరపకాయలు, గడ్డలు, జొన్న గుగ్గిళ్ళను అమ్మవారికి చెల్లించి మొక్కులు తీసుకున్నారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి తమ గుడ్డ గోదా, పంట పొలాలు బాగా పండి తమ ఇంట సిరులు కురియాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గిరిజన మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. లంబాడి భాషలో లయబద్ధమైన పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. మండలంలోని అన్ని గిరిజన తండాలో సీత్ల పండుగను నిర్వహించుకుని ఐక్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు గుగులోతు నర్సింగ్ నాయక్, మూడ్ రవీందర్ నాయక్,సురేందర్, అప్పా నాయక్, శంకర్ నాయక్, కృష్ణ నాయక్, వస్త్రం, మూడు శంకర్, జలంధ నాయక్, వీరన్న నాయక్, పాతులోతు నాగు నాయక్, శ్రీను నాయక్, గుగులోతు రమేష్ నాయక్, లింగా నాయక్ తోపాటు గిరిజన మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐఐటి విద్యార్థికి లాప్ టాప్ బహుకరణ



రేవల్లి మండలం బండరావిబాకుల గ్రామానికి చెందిన జలగం భద్రయ్య కుమారుడు జలగం సాయి రుషీత్ కాన్పూర్ ఐఐటి లో సీటు సంపాదించారునిరుపేద కుటుంబానికి చెందిన సాయి రిషిత్ కు పెద్దమందడి మండలం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, %బఙఴ ఴఅటఖ్రు% మేనేజింగ్ పార్ట్నర్ శ్రీనివాస్ రెడ్డి గారు ల్యాప్టాప్ ను బహుకరించారు

ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థికి సూచించారు

# ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా

## బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో.





ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలు మంగళవారం రోజున సెప్టిక్ ట్యాంక్ లో పడి నగర్ లో చికిత్స పొందుతున్న బాధిత బాబుకు, వారి కుటుంబానికి తగు న్యాయం చేయాలని బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు, అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి యందు సెప్టిక్ ట్యాంక్ సంపు లో పడి బాలుడు తీవ్ర గాయాలతో కరీంనగర్ ప్రవేటు ఆసుపత్రి యందు చికిత్స పొందుతున్నాడు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి యందు విధులు నిర్వహిస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ పర్యవేక్షణ లోపం వలన, నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ఒక నిండు ప్రాణం చికిత్స పొందవలసిన పరిస్థితి ఏర్పడినది.ఆసుపత్రిలో అధికారులు నిత్యం నిర్లక్ష్యంగా వ్యవహిస్తున్న తీరు గతంలో కూడ చాలా సంఘటనలు జరిగినాయి. గత నెల జూన్ లో డెలవరీ సమయంలో బాబుకు చేయి విరిగినది. అలాగే సర్జరీ చేసినప్పుడు దూది మరిచిపోవడం జరిగినది. వారంరోజుల తరువాత ప్రవేటు ఆసుపత్రిలో స్కాన్ చేయగా దూది వున్నందున మరల సర్జరీ చేయడం జరిగినది. ఆసుపత్రిలో అధికారుల నిర్లక్ష్యం వలన అనేక సంఘటనలు జరుగుతున్నాయి. అలాగే ఉన్నత స్థాయిలో ఉన్న కొంతమంది డాక్టర్లు వారి స్వార్థ స్వలాభం కోసం వారు సొంతంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులకు పేషంట్లను పంపించడం జరుగుతున్నదని. జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి యందు జరిగిన సంఘటనలపై విచారణ చేసి, సంబంధింత ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా వైద్యాధికారుల పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, బీజేపీ సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు, పొల్సాని సంపత్ రావు,మేకల శ్రీనివాస్, ఒల్లే తిరుపతి,ఎర్రోళ్ల శ్రీకాంత్,,వేల్పుల రమేష్,పడాల శ్రీనివాస్,గుడ్ల సతీష్,పెంజర్ల రాకేష్,కుక్క వంశీ,గాదరి సతీష్,పిట్టా వినయ్,కందుల సదయ్య, కందుల రాజేందర్ పాల్గొన్నారు.

# చందమామ పీర్ల ఊరేగింపుతో పీర్ల పండగను ప్రారంభించిన గౌడ కుల పెద్దలు

## మొహరం పీర్ల పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ముజావర్లు షేక్ సైదా మోయిన్ నాగుల్

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్



ప్రతి ఏడాది హిందూ ముస్లింలు ఐక్యంగా వేలాది సంవత్సరాలుగా వస్తున్న ఆచారాలను పాటిస్తూ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని పీర్ల చావిడి బజారులో మంగళవారం మూడవ షరగత్ లో చందమామ పీర్ల ఊరేగింపు కార్యక్రమాన్ని పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు వల్లపుదాసు కృష్ణ గౌడ కులపెద్ద గౌడ్ బెల్లంకొండ చిరంజీవి బాల బోయిన సత్యనారాయణగౌడ్ అమర్ గౌడ్ రమేష్ గౌడ్ తదితరులతో కలిసి ప్రారంభించారు. అనంతరం గౌడ సంఘం పెద్దలను గౌరవిస్తూ వారిని ఘనంగా సన్మానించి పీర్లను పీర్ల గుండం చుట్టూ తిప్పి గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా వారితో కలిసి ముజావర్లు షేక్ సైదా మోయిన్ నాగుల్ మీరాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మొహరం పీర్ల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వల్లపుదాసు వెంకటేశ్వర్లు గౌడ్ దొంతగాని వెంకటేష్ గౌడ్ వల్లపు దాస్ పాండు గౌడ్ గండు పరశురాములు గౌడ్ కుక్కడపు రామకృష్ణ గౌడ్ బత్తిని శ్రీను దొంతగాని సోమయ్య గౌడ్ తండ బిక్షం గౌడ్ వల్లపు దాస్ సాయన్న శ్రీను గౌడ్ చిన్నగాని సైదులు గౌడ్ తదితర గౌడ సోదరులకు గీత కార్మికులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఉన్నత అధికారి



ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ మండల కేంద్రంలోని అనుబంధ గ్రామం ఉదన్ రావు పల్లి గ్రామంలో ఉన్నతాధికారి శానిటైజేషన్ మరియు అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు కావలసిన పౌష్టికాహారం గురించి తెలుసుకోవడం జరిగింది.వారంలో రావాల్సిన గుడ్లు.పళ్ళు. పాలు. ప్రతిరోజు పిల్లలకు అందించాలని అంగన్వాడి స్టాప్ కు తెలియజేశారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ సెక్రెటరీ వీధి దీపాలు డ్రైనేజీ మురికి లేకుండా గ్రామపంచాయతీ సిబ్బంది కి తెలియజేశారు. పిచ్చి మొక్కలు ఉన్న సందర్భంలో వర్షాకాలం సందర్భంగా పాములు తేళు ఉండే సందర్భం ఉంటుంది. కాబట్టి క్లీన్ గా ఉంచుకోవాలని తెలియజేశారు..

# శ్రీ ధర్మశాస్త్ర గోశాల ను సందర్శించిన బిజెపి నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని మార్కండేయ కాలనీ వద్ద శ్రీ ధర్మశాస్త్ర గోశాలను బిజెపి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా గోశాలలో ఉన్నటువంటి గోమాతల యోగక్షేమాలు తెలుసుకొని మావంతుగా వాటి నిర్వహణకు సంబంధించి పూర్తి సహకారం బిజెపి పార్టీ తరుపున ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మన హిందూ సాంప్రదాయంలో గోమాతకు ఉన్న విశిష్టతను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ,గోవులను కాపాడుకునె బాధ్యత మనందరిపై ఉన్నదని ,ఈ క్రమంలో తమ దగ్గర ఉన్న గోవులకు గాని ,గోశాలలకు గాని ,ఆర్థిక, వస్తు, గ్రాస రూపేనా సహాయం అందించాలని, ఇటువంటి మహత్తర కార్యాన్ని నిర్వహిస్తున్న గోశాల ఫౌండేషన్ సభ్యులకు వారి తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు కూకట్ల నాగరాజు, ఎలవెని తిరుపతి, ఎనగందుల సతీష్, బుర్ర సతీష్ గౌడ్, శేకర్ మాస్టర్, చిట్టవేని సదయ్య, పోచంపల్లి ఈశ్వర్, ఇగురం రామస్వామి, మెండ శంకరయ్య, సలిగంటి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# పనులు పారదర్శకంగా ఉండాలి.



పిల్లలకు మెరుగైన విద్యాబోధన అందించాలి.

కేసారం రెండు పడకల గదుల ఇండ్ల పరిశీలన.

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: కేసారం ఫేస్ 2 రెండు పడకల గదుల ఇండ్లలో సి.సి. రోడ్లు, సంప్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కేసారం మొదటి, రెండో ఫేస్ రెండు పడకల గదుల ఇండ్లను, ప్రైమరీ పాఠశాల అలాగే సూర్యాపేట లోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్, జెడ్పి ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేసారం ఫేస్ 1 రెండుపడకల గదుల ఇండ్ల తో పాటు ఫేస్ 2 లోని సంప్, సి.సి రోడ్ల పనులను పరిశీలించి పనులు నాణ్యతతో ఉండాలని పనులు అలాగే వేగవంతం చేయాలని సూచించారు. రెండు పడకల ఇండ్లకు విద్యుత్ కనెక్షన్లను త్వరలో చేపట్టాలని , వాటర్ లైన్, శానిటరీ పనులు సక్రమంగా మొదలు పెట్టనందున ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసారం లోని ప్రైమరీ, సూర్యాపేట లోని జెడ్పి ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నందున పిల్లలకు మెరుగైన విద్యా బోధన అందించాలని సూచించారు. అదేవిదంగా పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలని, పిల్లల ప్రవేశాలు, హాజరు శాతం ఎక్కువగా ఉండాలని పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణి వివరాలు తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలకు మైనర్ పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని పనులను వేగవంతం చేయాలని సూచించారు.

తదుపరి ఫేస్ 2 రెండుపడకల గదుల ఇండ్ల పనులపై ఆర్.డి.ఓ, ఆర్.అండ్ బి ఇంజనీరింగ్ అధికారులతో పనులపై సమీక్షించి , పనులు వేగవంతం గా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

# కేసీఆర్ ఓడిపోతే ఉద్యోగాలు వస్తాయనే కాంగ్రెస్?కు ఓటేశారు..

## బీజేపీ యువ నాయకులు కొర్ర సాయినాథ్ నాయక్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మీద కన్నెర్ర చేసి కేసీఆర్ ఓడిపోతేనే తమకు ఉద్యోగాలు వస్తాయని.. అందుకే నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారని బీజేపీ యువ నాయకులు కొర్ర సాయినాథ్ నాయక్ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఇచ్చిన హామీలకు ఇప్పుడు చేతలకు పొంతన లేకుండా పోయిందని ఆరోపించారు. నిరుద్యోగులు రెండే డిమాండ్ చేస్తున్నారు.. ఒకటి ఉద్యోగాల సంఖ్య పెంచి నోటిఫికేషన్ తిరిగి ఇవ్వమంటున్నారు. రెండవది పరీక్షకు పరీక్షకు మధ్యలో గ్యాప్ ఉండేలా ఎక్సమ్ డేట్స్ ఇవ్వమని అడుగుతున్నారని తెలిపారు. విద్యార్థులు బయట ఆందోళనలు, దీక్షలు చేస్తున్నారు.. ఇళ్లలోనే కూర్చొని నిరాహారదీక్ష చేస్తున్నారు.. అలాంటి వారి మీద లాఠీచార్జీలు చేస్తున్నారు.. కొడుతున్నారు, ఇబ్బందులు పెడుతున్నారని అయన పేర్కొన్నారు. వారు అనుభవిస్తున్న నరకం చూస్తుంటే బాధ అనిపిస్తుందని అన్నారు.మొత్తం విద్యార్థి లోకానికి, నిరుద్యోగులకు ఈ ఆరు నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం మీద అసహ్యం కలిగిందని అయన చెప్పారు. రేవంత్ రెడ్డి ఎన్ని మాటలు చెప్పారో దానికి విరుద్ధంగా పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. నిరుద్యోగుల డిమాండ్లకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతును అందిస్తుంది.. వారు చేసే ఉద్యమాల్లో తాము ప్రత్యక్షంగా పాల్గొంటామన్నారు. బీజేవైఎం తెగించి ఆందోళన చేస్తుంది.. లాఠీచార్జీ చేసిన, జైల్లో పెట్టిన వెనకడుగు వేయడం లేదు. ప్రభుత్వం పేషజాలకు పోకుండా వారి డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.ఇదిలా ఉంటే.. పీర్జాదిగూడలో హృదయవిధారక పరిస్థితి ఉందని బీజేపీ యువ నాయకులు కొర్ర సాయినాథ్ నాయక్ తెలిపారు. ఇప్పుడు ఇల్లు కట్టుకునే వాళ్ళు నెలకి 500 రూపాయల ఇన్స్టాల్మెంట్ కట్టి 100 గజాలు 200 గజాలు కొనుక్కున్నారని అన్నారు. వారికి మునిసిపల్, జీహెచ్ఎంసి పర్మిషన్ తో పాటుగా అన్ని రకాల అనుమతులు ఉండి ఇల్లు కట్టుకున్నారన్నారు. అంతా పూర్తయ్యాక ఇప్పుడు వారి ఇళ్ళను కూల్చివేయడం సరికాదు.. ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపిత కూల్చివేతలు అని మండిపడ్డారు. పేదల జోలికి పోతే చీల్చి చెండాడుతామని హెచ్చరించారు. పేదల జోలికి వస్తే ఊరుకునే పరిస్థితి లేదు.. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో గులాంగిరి చేసిన అధికారులు జైలపాలయ్యారు అనే విషయాన్ని మరోసారి గుర్తు చేస్తున్నామని బీజేపీ యువ నాయకులు కొర్ర సాయినాథ్ నాయక్ తెలిపారు. పేదలకు ఇబ్బంది పెడితే వారి జేజమ్మతోనైనా కొట్లాడటానికి సిద్ధం అని బీజేపీ యువ నాయకులు కొర్ర సాయినాథ్ నాయక్ అన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 22 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 22 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు.మంగళవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ సుల్తానాబాద్ మండలంలో పలు గ్రామాల్లో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ,ఐతరాజ్ పల్లి గ్రామంలో యార్ల మల్లయ్య ఇంటి వద్ద ఆటోలో తరలించడానికి సిద్ధంగా ఉన్న 22 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తనిఖీల్లో పట్టుకోవడం జరిగిందని అన్నారు. సదరు రేషన్ బియ్యాన్ని పెద్దపల్లి ఎం.ఎల్.ఎస్ పాయింట్ కు తరలించామని అన్నారు.

యార్ల మల్లయ్యపై ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశామని అన్నారు .ఈ తనిఖీలలో ఎన్ఫోర్స్మెంట్ సంబంధిత, జిల్లా పౌర సరఫరాల అధికారులు పాల్గొన్నారు.





# ఉపాధ్యాయుల లేక పాఠశాలకు తాళం

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంభావి ప్రతినిధి/జూన్ 09:-

చిన్నంబావి మండలం లోని అయ్యావారి పల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఏర్పడింది.తక్షణమే పాఠశాల కు ఉపాధ్యాయులను కేటాయించాలని ఆ పాఠశాల విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,గ్రామస్తులు మండల కేంద్రం లోని వాల్మీకి చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు,మాట్లాడుతూ గత విద్య సంవత్సరం లో కూడా ముగ్గురు ఉపాధ్యాయులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని,ప్రస్తుత విద్యా సంవత్సరం లో 69 మంది విద్యార్థులు వుండగా ఒకటే టీచర్, ఒక పి.ఇ.టీ.టీచర్, వున్నారని,ఏడుగురు ఉపాధ్యాయులకు గాను ఐదు ఖాళీ గా వున్నాయి అని,ఉపాధ్యాయులు లేక పోతే విద్యార్థుల చదువులు సాగేది ఎట్లా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైన విద్య శాఖ అధికారులు స్పందించి సకలం లో పాఠశాల కు అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులను కేటాయించాలని కోరుతూ ధర్నా అనంతరం విద్యార్థులు ర్యాలీగా వెళ్లి విద్య శాఖ అధికారి కి వినతి పత్రం అందజేశారు.





# విద్యార్థిని, విద్యార్థులు చదువుపై మక్కువ పెంచు కొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలి:

## : రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జూలై 9: విద్యార్థిని, విద్యార్థులు చదువుపై మక్కువ పెంచుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు.

మంగళవారం ఇంచర్ల లోని ఎంఆర్ ఫ%శీ%క్షన్ హాల్ లో 2023-24 విద్యా సంవత్సరం 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో టాపర్లుగా నిలిచిన 27 మంది పదవ తరగతి 16 మంది ఇంటర్మీడియట్ విద్యార్థినిలకు మహబూబా బాద్ పార్లమెంట్ నియోజక వర్గ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలసి రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు, సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సైకిళ్ల పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై మక్కువ పెంచుకొని ఉన్నత శిఖరాలను అధిరో హించడానికి కృషి చేయాలని అన్నారు. ఇలాంటి ప్రోత్సా హకాలు విద్యార్థులు మరింత ఉత్సాహంగా చదువులో రాణించుటకు ఉపయోగ పడతాయని మంత్రి అన్నారు. ఇదే విధంగా భవిష్యత్తులో సైతం క్రమశిక్షణతో వ్యవహ రించి, మంచి ఫలితాలు సాధించాలని మంత్రి విద్యార్థులకు సూచించారు.

రాబోయే సంవత్సరంలో సైతం

10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులపై ముందు నుంచి ప్రత్యేక శ్రద్ధ వహించి మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని అన్నారు.

మహబూబాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ ఒక కుటుంబంలో ఒక అమ్మా యిని గొప్ప చదువులు చదివించడం వల్ల ఆ కుటుంబం మొత్తం బాగుపడు తుందని తెలిపారు.

ఇంటిలో మనం అన్ని అంశాలలో అబ్బాయిలను, అమ్మాయిలను ఒకే రీతిలో చూడటం ప్రారంభించాలని, బాలికలను కొన్ని రంగాలకు మాత్రమే పరిమితం చేయవద్దని, మగవారితో సమానంగా వారికి క్రీడలు మొదలగు రంగాలలో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వారి అభిరుచుల ప్రకారం ఆశయాలను నిర్దేశించు కోవాలని, వాటి సాధన కోసం నిర్విరామంగా, క్రమశిక్షణతో కృషి చేయాలని అన్నారు. మనకు నైపుణ్యం ఎంత ఉన్నప్పటికీ క్రమశిక్షణ, పట్టుదల లేకపోతే గొప్ప స్థాయికి చేరుకోలేమని, క్రమశిక్షణ పట్టుదల ఉంటే నైపుణ్యం తక్కువ ఉన్న వివిధ అంశాలను నేర్చుకొని గొప్ప స్థాయికి చేరుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, సంబంధిత అధికారులు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.